వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 26, నవంబర్, 2022 | 16 పేజీలు




## మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తున్న కేసీఆర్



వరంగల్ భరోసా కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన

2లో..

### అక్కడ అవినీతికి

# అంతేలేదు..



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, ములుగు:

ఆ డిసివో కార్యాలయం అడ్డదారి వ్యవహారాలకు అడ్డాగా మారిపోతుంది. కార్యాలయంలో అవినీతి పరుల సంఖ్య ఎక్కువగానే ఉండడంతో సొసైటీల మాటు జరిగే దొడ్డి దారి తంతులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఈ కార్యాలయంలోని అవినీతికి కింగ్‌మేకర్‌గా పేరుతెచ్చుకున్న ఓ వ్యక్తి తన సామాజికవర్గంకు చెందిన ప్రజాప్రతినిధులు పెద్ద స్థాయిలో ఉన్నారనే పేరుతో జిల్లాకు చెందిన ఉన్నత స్థాయి అధికారులను సైతం కనీసం పట్టించుకోని పరిస్థితి నెలకొంది. అవినీతి కింగ్ కారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల మధ్య వివాదాలు చోటుచేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయనే విషయం సాక్షాత్తు జిల్లా పాలన అధికారి దృష్టికి పలుమార్లు ఫిర్యాదుల రూపంలో వెళ్ళినా పట్టింపేలేని పరిస్థితి.

- డిసిఓ కార్యాలయంపై
- ఏసిబి దృష్టికి
- సొసైటీల పేరుతో
- అక్రమ వసూళ్ళపై ఫిర్యాదు
- ఫిర్యాదు చేసినా రద్దుచేయని తెగింపు
- ఇసుక అక్రమాలకు వత్తాసు పలుకుతూ
- ఆదివాసీల మధ్య చిచ్చుపెడుతున్న వైనం
- తగ్గేదే లేదంటున్న అవినీతి కింగ్
- అక్రమాలపై కలెక్టర్‌కు ఎన్నో ఫిర్యాదులు

### విశ్రాంత వీఆర్వో

# నకిలీలలు



- అక్రమాలకు నిలయంగా తహసీల్దార్ కార్యాలయం
- టాస్క్‌ఫోర్స్ తనిఖీలు అంతంతమాత్రమే
- ఎన్నో రికార్డులు తారుమారు
- లేని భూమికి కూడా పట్టాలు
- భూరికార్డు మాయంలో తానే రాజు తానే మంత్రి
- నెక్కొండ ముద్రలు మాయం..?
- మాజీ వీఆర్వో వెంకట్‌రెడ్డిని కాపాడడానికి దిగిన ప్రభుత్వ పారిశ్రామికవేత్త





2లో..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :

వ్యవసాయ భూములకు రెక్కలు రావడంతో తహసీల్దార్ కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారింది. వరంగల్‌జిల్లా నెక్కొండ మండలంలోని ఓ విశ్రాంత విఆర్వో నెక్కొండ పర్వతగిరి మండలంలోని పలురికార్డులను తారుమారుచేసి లేని భూములకు పత్రాలు గతకొన్నేళ్లుగా రెవెన్యూ కార్యాలయంలో ఏకచత్రాధిపత్యం చేస్తున్న వీఆర్వో భాగవతం బయటపెట్టకుండా రెవెన్యూ అధికారులు కాపాడుతున్నారనే విమర్శలు వినిపస్తున్నాయి.

## మీ రాజన్న బిడ్డను మీ కోసం వచ్చా



2 లో..

- తెలంగాణను భ్రష్టుపట్టిస్తున్న కేసీఆర్
- ప్రజా సంక్షేమం పట్టని తెలంగాణ ప్రభుత్వం
- పోడు భూముల గిరిజన రైతులకు పట్టాలివ్వాలి
- వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ములుగు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కేసీఆర్ భ్రష్టుపట్టిస్తున్నాడని వైఎస్ఆర్‌టిపి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.

### గిరిజన విద్యా సంస్థల పనితీరుపై

## అప్రమత్తంగా ఉండాలి



16లో..

సమీక్షా సమావేశంలో ఐటిడిఎ పిఓ అంకిత్

గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకులాల పనితీరుపై అన్ని స్థాయిల గిరిజన సంక్షేమశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అంకిత్ ఆదేశించారు.

### విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను

## వెలికితీసే సైన్స్‌ఫెయిర్

- జిల్లాకు విద్యాశాఖలో రాష్ట్ర స్థాయి గుర్తింపు
- రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తున్న కేసీఆర్





ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: మహిళా భద్రత విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత సీరియస్‌గా ఉన్నారని అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా షీ టీమ్స్ భరోసా కేంద్రాలు పెట్టి వారి భద్రతకు పెద్దపీట వేసారని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరాల శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం వరంగల్ పోలీస్ కమీషనర్ పరిధిలో భరోసా కేంద్ర నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అరాచకాలు చేసే వారిని ఉపేక్షించేది లేదన్నారు. మహిళల విషయంలో ప్రజల్లో మార్పులు తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భరోసా కేంద్రం ఏర్పాటుతో పాటు ప్రజల్లో మార్పు తీసుకురావాలి, హత్యాచారాలు చేసేవాళ్లు ఉన్నారని వారిపై కఠినంగా వ్యవహరించాలి. సీఎం కేసీఆర్ మహిళల భద్రత విషయంలో పట్టుదలగా ఉన్నారు. రాష్ట్రంలో పోలీసు వాళ్లు చాకచక్యంగా పటిష్టంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వం కూడా వారికి అదే స్థాయిలో విస్తృత అధికారులు ఇచ్చి గౌరవం కూడా కల్పించిందన్నారు. ఎంపి పసునూరి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో పోలీసులు ఫ్రెండ్లీగా ఉంటున్నారు. దేశంలో మనం నెంబర్ వన్‌గా ఉన్నాం, ప్రశాంతంగా ఉండేందుకు పోలీసులు చేస్తున్న కృషి అద్భుతమన్నారు. మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు, దాడులు జరిగినా 24గంటల్లో దోషులను పట్టుకొని శిక్షిస్తున్నారు. శుక్రవారం మహిళల భద్రత కోసం భరోసా కేంద్రం కోసం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం సంతోషమన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మహిళల రక్షణ ధ్యేయంగా షీటీమ్స్ భరోసా కేంద్రాలు సఖీ కేంద్రాలు పెట్టి దేశానికి రోల్ మోడల్ చేశారన్నారు. చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఒక వైపు సంక్షేమం అభివృద్ధి చేస్తూనే మహిళలకు భరోసా భద్రత ఇస్తున్నారన్నారు. గతంలో ఎక్కడ లేని విధంగా షీటీమ్స్ పెట్టి అత్యంత భద్రత కల్పించారన్నారు. మహిళలకు మేయర్ పదవులు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ తరుణ్‌జోషి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ అశోక్, జెమిని సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్‌రెడ్డి, అనురాగ్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత వీఆర్వో నకి “లీల”లు

(మొదటి పేజీ తరువాయి..)

ఇటీవల మండలంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు సాయిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ వీఆర్వో ఇంటిపై దాడులు చేసి కీలకపత్రాలను స్వాధీనం చేసుకన్నారు. కేవలం నెక్కొండ మండల పరిధిలోనే కాకుండా పర్వతగిరి మండలంలో పలు అక్రమాలకు పాల్పడ్డారని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

### పూర్తిస్థాయిలో విచారణ జరిగేనా..:

పర్వతగిరి మండలంలో చింతనెక్కొండ, దౌవలత్‌నగర్, నెక్కొండ మండలంలోని కొత్తకొండ, చంద్రుగొండ, ఫణికర, నెక్కొండ, రెడ్లవాడ పలు గ్రామాల్లోని వివిధ సర్వే నంబర్లపై పలువురికి లేని భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇందులో వివిధ రంగాల్లో పనిచేస్తున్న వ్యక్తులకు భూమిపట్టాలు గతంలో మాజీ వీఆర్వో జారీచేశారు. వాటితో ప్రతియేటా రైతుబంధు పొందుతున్నారు. లేనిభూమిని ఉన్నట్లు రికార్డులో సృష్టించడంలో మాజీ వీఆర్వో దిట్ట. ఆయన పలువురికి కేవలం రైతుబంధు, రైతుభీమా కోసం ఈ పాస్‌పుస్తకాలు జారీచేశారని పలువురి ఆరోపణ. ఇందుకు కొంతమంది రెవెన్యూ అధికారులు సహాయపడ్డారు. తమ భాగోతం బయటపడకుండా చూసుకోవడానికి మాజీ వీఆర్వోను కాపాడడంలో పలురంగాల వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు.

### విచారణపై అనుమానాలు..:

నాలుగురోజుల క్రితం టాస్క్‌ఫోర్స్ అధికారులు మాజీ వీఆర్వో ఇంటిపై దాడులుజరిపి పలు కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వివిధ గ్రామాలకు చెందిన పలు పాసుపుస్తకాలు, కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వాటితోపాటు అక్రమంగా తయారుచేసి పట్టాదారు పాసుపుస్తకాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టకుండా కేవలం అక్రమంగా రికార్డులు కలిగి ఉన్నారని ఆరోపిస్తూ కేసునమోదు చేయడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. పర్వతగిరి మండల రెవెన్యూ ముద్రలు లభ్యమైనట్లు తెలిసినప్పటికీ నెక్కొండ మండలానికి చెందిన ముద్రలు, రికార్డులు మాయమయ్యాయి. వీటిపై ఎలాంటి సమాచారం లేదు. నెక్కొండ మండలంలోని పలు గ్రామాల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి. వాటిపై విచారణ చేపట్టకుండా తప్పించుకునేందుకు అధికారులు కష్టపడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### ఎన్నో అక్రమాలకు తెరలేపిన మాజీ వీఆర్వో మద్ది వెంకట్‌రెడ్డి

మాజీ వీఆర్వో గత పదేళ్లక్రితం పదవీ విరమణ చేశారు. నిత్యం తహసీల్దార్ కార్యాలయానికి వస్తుంటారు. అధికారులు అండదండలతో ఎన్నో ఎకరాల తప్పుడు లెక్కల భూమికి తెరలేపారు. తమకు అనుకూలంగా ఉండే పలు రాజకీయ పారిశ్రామిక వేత్తలకు నకిలీ ధ్రువపత్రాలు జారీచేశారని ఆరోపణలు వెలువడుతున్నాయి. మాజీ వీఆర్వోను పూర్తిస్థాయిలో విచారణ చేపడితే పలు అక్రమాలు బయటపడే అవకాశం ఉంది. అయినా అవినీతికి అంతులేదు. కేవలం అతనినికా పాడడం కోసం పలువురు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. డబ్బుసంపాదనకోసం అనేక భూములను తారుమారుచేసి రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఇప్పటికీ తమ భూమికి పత్రాలు రాక కార్యాలయం చుట్టు తిరుగుతున్నారు. ఎక్కడ ప్రభుత్వ భూములున్నా కబ్జా చేస్తున్నారు. సొంత గ్రామంలో విలువైన ప్రభుత్వ భూమిని తనపేర పట్టా చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.




# మీ రాజశేఖర్ రెడ్డి బిడ్డను... మీ కోసం వచ్చా...

(మొదటి పేజీ తరువాయి..)

ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని వెంకటాపూర్, ములుగు మండలాల్లో శుక్రవారం ప్రజాప్రస్థానం పాదయాత్ర చేపట్టారు. ఉదయం 10.30 గంటకు వెళ్తుర్లపల్లి గ్రామంలో నుండి పాదయాత్ర చేపట్టి నారాయణగిరి పల్లె, బుద్ధారం, చాతరాజుపల్లి, కేశవాపూర్, నర్సాపూర్, సింగరకుంట పల్లి, పాపయ్యపల్లె, బండారుపల్లి గ్రామాల మీదుగా పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలకు అబివాదాలు తెలుపుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ పాదయాత్ర చేపట్టారు. సాయంత్రం ములుగు జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహించి ఏర్పాటు చేసిన సభలో వేలాది మందిగా కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిలమ్మ మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వ వైఖరిపై, ఆయన చేపుడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఆయన తెలిపారు. నేను రాజశేఖర్ రెడ్డి బిడ్డనని, మీకు రాజశేఖర్ రెడ్డి కలలు కన్నా రాజ్యం స్థాపనకు తాను మీ ముందుకు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన పథకాలు ఆరోగ్యశ్రీ పథకం, 108 అంబులెన్స్, ఇందిరమ్మ ఇల్లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఏకకాలంలో పంట రుణమాఫీ వంటి ఎన్నో పథకాలు ప్రస్తుతం ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని, రైతులు, దళితులు, గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని షర్మిల తెలిపారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్రూం ఇళ్లు ఎక్కడికి పాయే అని ఆమె పేర్కొన్నారు. ములుగు నియోజకవర్గానికి కేసిఆర్ చేసిందేమి లేదని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ములుగు కు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారని ఆమె తెలిపారు. కేజి టూ పీజీ ఉచిత చదువులు లేవని, అన్ని మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆమె ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టును రూపొందించి తెలంగాణలో లక్షలాది ఎకరాల భూమికి సాగునీటిని అందించారని ఆమె తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ములుగు నియోజకవర్గంలోని ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదని వివరించారు. కాకతీయులు నిర్మించిన చెరువులు, కుంటల కాలువలు, తూములకు మరమ్మతులు చేపట్టారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని షర్మిల అన్నారు. ఈ పాదయాత్ర సమావేశంలో వైఎస్ఆర్‌టిపి ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిశీలకులు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, ములుగు పరిశీలకులు దామెర్ల విజయ కుమార్, యూత్ జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి మెట్టు సురేశ్, దుగ్యాల ప్రవీణ్, మైదాన ప్రాంత జిల్లా అధ్యక్షులు బానోతు రాజేందర్, నాయకులు కొండబోయిన దిలీప్, బల్ల ప్రతాప్, చేను నరేశ్, ఎండీ అబ్బాస్, కబ్బాక ఆకాశ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అక్కడ అవినీతికి అంతేలేదు..

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో ఆ కార్యాలయంపై ఏసీబీకి ఫిర్యాదులు చేయాలనే వాదనలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఆదివాసీ ఇసుక సొసైటీల పేరుతో ములుగుజిల్లాలోని డీసీవో కార్యాలయంలో సాగుతున్న అవినీతి దందా జిల్లా వ్యాప్తంగా అతిపెద్ద అవినీతి పరులకు కేర్ ఆఫ్ అడ్రస్సుగా మారుతున్న పరిస్థితి నెలకొంది. ఏజెన్సీలో ఇసుక తొలకాలకు సంబంధించి సొసైటీల అనుమతి అవసరం ఉన్న నేపథ్యంలో ఆయా సొసైటీల మంజూరు ప్రక్రియను తమ ఆర్థిక స్టేటస్‌ను పెంచుకునే దిశగా జిల్లాలోని డీసీవో కార్యాలయంలో కొందరు అవినీతి పరులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివాసీల మధ్య చిచ్చుపెట్టే దిశగా ఒకే ప్రాంతంలో పలు సొసైటీలను మంజూరు చేస్తూ నిబంధనలను అతిక్రమిస్తున్న ఆ కార్యాలయంలో అవినీతిపై ప్రశ్నించేవారు లేకపోవడంతో అక్కడ ఉన్న అవినీతి కింగ్ పెట్రేగి పోతున్నాడు. తమకు అనుకూలమైన వారికి సొమ్ములు ఎక్కువ ఇచ్చిన వారికి నిబంధనలను పూర్తి స్థాయిలో అతిక్రమిస్తూ సొసైటీలో అనుమతులు ఇస్తూ పోతున్న ఆ కింగ్‌పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే తమ ప్రాంతంలో సొసైటీలు ఉన్నప్పటికి కేవలం స్వలాభం కోసం డీసీవో కార్యాలయంలో కొత్తగా సొసైటీలను ఏర్పాటు చేసే పనిలో లక్షలాది రూపాయలు వెనకేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆ కార్యాలయంలోని అవినీతికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన కింగ్‌పై మహిళా ఆదివాసీలు పలు మార్లు అనేక ఫిర్యాదులు చేసిన పరిస్థితులు ఉన్నప్పటికి కలెక్టర్ సైతం నిబంధనలకు విరుద్ధంగా సొసైటీలను చేయవద్దంటూ ఆదేశాలు ఇచ్చినా సదరు డీసీవో కార్యాలయంలోని ఏ ఒక్కరు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఒక్కో సొసైటీకి లక్షల్లో డిమాండ్ చేస్తున్న అవినీతి కింగ్ సొసైటీలను చీల్చే ప్రక్రియలో విజయవంతం అవుతూ ఆదివాసీ ప్రాంతాలలో గిరిజన మధ్య ఘర్షణలకు ఊతం ఇస్తున్నారు. ఇప్పటికే ఉన్న సొసైటీ సభ్యులను చీల్చేలా వేరే సొసైటీలు ఏర్పాటు చేసుకునేలా అవినీతి కింగే సలహాలు ఇస్తూ అందుకు అనుగుణంగా తెగింపు ధోరణిలో ఇష్టానుసారంగా ఆదివాసీ సొసైటీలను ఏర్పాటు చేస్తూ పోతున్నా అడిగే దిక్కే లేకుండా పోయింది. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా జిల్లాలో పాలనపై పట్టులేని అధికారుల మాటను డీసీవో కార్యాలయంలో వినే పరిస్థితి లేకపోవడంతో జిల్లా వ్యాప్తంగా అనేక దొడ్డుదారి సొసైటీలకు ఇప్పటికే ఏర్పాటయ్యాయి. ఆ కార్యాలయంలోని అవినీతి కింగ్ తన సామాజిక వర్గానికి సంబంధించిన బలమైన ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయనే పేరుతో ఇసుక మాఫియాకు సహకరిస్తూ జిల్లాలోని ఉన్నత స్థాయి అధికారులనే పూచికపుల్లతో సమానంగా తీసివేయడం చర్చనీయాంశంగా మారింది.

### తాజావివాదంలోను తెగింపు ధోరణినే

ఇటీవల జిల్లాలోని వెంకటాపురం మండలానికి సంబందించి జరిగిన ఇసుక రీచ్ గ్రామసభల్లో రెండు దొడ్డుదారి సొసైటీలకు అర్హత ఉందంటూ డీసీవో కార్యాలయం నుండి వచ్చిన లేఖల నేపథ్యం ఇక్కడ కొత్త వివాదాలకు దారి తీసింది. ఆ మండలంలో బలమైన ఆదివాసీ సొసైటీ ఉన్నప్పటికి దాన్నే చీల్చి కొత్త సొసైటీలు ఏర్పాటు చేసేందుకు ఇసుక మాఫియాతో కలిసి డీసీవో కార్యాలయం ఆడుతున్న అవినీతి ఆటపై ఆదిలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి ఆదివాసీ మహిళలు లిఖితపూర్వంగా ఫిర్యాదు చేసిన పరిస్థితి ఉంది. అప్పట్లోనే కలెక్టర్ సంబంధిత అధికారులను పిలిపించి దొడ్డిదారిలో సొసైటీలు చేయవద్దని వివాదాలకు కారణం కావద్దు అంటూ హెచ్చరించినా .. పాత రేట్ల పేరుతో ఆయా సొసైటీలను మంజూరు చేసి తగ్గేదేలేదంటూ తమ తెగింపు ధోరణిని అవినీతికింగ్ ప్రదర్శించారు. అటు కలెక్టర్ ఆదేశాలను లెక్క చేయకుండా ఇటు ఆదివాసీ మహిళల అభ్యర్థలను పట్టించుకోకుండా కేవలం ఇసుక బినామీలు ఇచ్చే సొమ్ములకు కక్కుర్తి పడిన అవినీతి పరులు ఆయా సొసైటీలను మంజూరు చేసిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో వివాదాలు చోటుచేసుకున్నాయి. దొడ్డిదారి సొసైటీలు అర్హత ఉందంటూ డీసీవో కార్యాలయం చేసిన అడ్డగోలు వ్యవహారాల కారణంగా ఏజెన్సీలో వివాదాస్పద పరిస్థితులు నెలకొంటున్నారు. అన్ని సార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా కనీసం లెక్కేచేయని పరిస్థితులు అవినీతి కింగ్ ఉన్నారంటే పాలనపై ఆయనకున్న చులకనభావం అర్థం అవుతుంది. తాజాగా కూడా దొడ్డిదారిలో అర్హత సంపాదించిన సొసైటీలపై కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్ళినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు జిల్లా వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి.

### కలెక్టర్ సీరియర్‌గా తీసుకోవాలి

జిల్లా వ్యాప్తంగా అడ్డదారిలో ఇసుక సొసైటీల ఏర్పాటుకు కంకణం కట్టుకున్న డీసీవో కార్యాలయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించకపోతే ఆదివాసీ ప్రాంతానికి అన్యాయం చేసినవారు అవుతారు. ఇసుక మాఫియా, డీసీవో కార్యాలయంలోని అవినీతి పరులు కలిసి ఆడుతున్న దొంగాటపై ఎవరైనా ప్రశ్నించినా .. అడ్డుకున్నా .. వారిపై కూడా ఆదివాసీల పేరుతో ఫిర్యాదులు చేయించే అనైతిక చర్యలకు ఈ గ్యాంగ్ పాల్పడుతుంది. ఓ ఉన్నత స్థాయి అధికారి ఆదేశాలను సైతం లెక్కచేయకుండా అడ్డగోలు సొసైటీలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సాగుతున్న తంతును ఇప్పటికైనా అడ్డుకోకపోతే జిల్లాలో పాలనపై జనాల్లో చులకన భావం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

### -ఏసీబీకి

ములుగు జిల్లాలోని డీసీవో కార్యాలయంలోని అవినీతి పరుల తంతుపై అవినీతి నిరోధక శాఖ దృష్టికి తీసుకెళ్ళేందుకు కొన్ని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శ్రీకారం చుట్టారు. తాజాగా చోటుచేసుకున్న రెండు దొడ్డిదారి సొసైటీల ఏర్పాటును ఉదాహరణగా తీసుకుని జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు డీసీవో కార్యాలయంలో అడ్డగోలుగా నిబంధనల విరుద్ధంగా జరిగిన సొసైటీల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను సేకరించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆదివాసీల సహకారంతో అవినీతి ఉద్యోగులపై పూర్తి స్థాయి వివరాలను పొందుపరిచిన ఫిర్యాదులను అవినీతి నిరోధక శాఖకు పంపే పనులోనిమగ్నమై ఉన్న నేపథ్యంలో ఆ కార్యాలయంలో అవినీతి తంతును అడ్డుకునే దిశగా అడుగులు పడతాయని భావిద్దాం.

# పోలీస్టేషన్‌లో న్యాయం జరగడం లేదు

## ప్రాణ భయం ఉంది రక్షణ కల్పించండి



నడికూడ,ప్రభాతవార్త: న్యాయం కోసం పోలీస్టేషన్‌కు వెళ్ళినా న్యాయం జరగడం లేదని నడికూడ మండల వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ రంజాన్ వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమపై కర్రలతో దాడి చేసిన వారిపై పరకాల పోలీస్టేషన్‌లో బుదవారం పిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి విచారణ చర్యలు చేపట్టడం లేదని మీడియా ముందు వారి గోడు వెల్లడించారు. పోలీసులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.వారు తెలుపుతున్న వివరాల ప్రకారం బుదవారం రంజాన్ అతని భార్య షమీనా వారి పొలంలో పనులు చేస్తుండగా తమ సోదరుడైన రజాక్ అతని కుమారుడు అజారుద్దీన్ పాత గొడవలు దృష్టిలో పెట్టుకొని పథకం ప్రకారం తమ పై కర్రలతో దాడి చేసి వెళ్ళిపోయారని తెలిపారు. చికిత్స పొందుతూ అదే రోజు దాడి చేసిన వారిపై చర్యల కోసం పరకాల పోలీస్టేషన్‌లో పిర్యాదు చేయగా ఇంత వరకు పోలీసులు విచారణ చేయలేదన్నారు. ప్రస్తుతం రంజాన్ అతని భార్య షమీనా పరకాల ప్రైవేట్ అసు పత్రిలో చికిత్స తీసుకుంటున్నట్టు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. పోలీస్టేషన్‌లో న్యాయం జరగకపోతే పై అధికారులను సంప్ర దిస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

### భూ వివాదమే కారణం

వారి మద్య ఉన్న భూ వివాదమే కారణమని తెలుపుతూ వారికి ఉండబడిన భూమిని ఖాబ్జా చేసేందుకు తన సోదరుడు రజాక్ ప్రయత్నం చేసున్నారని గతంలో కూడా ఇలాంటి దాడులు చేసే ప్రయత్నాలు చేశారని రంజాన్ కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అపుడు కూడా పోలీస్టేషన్‌లో పిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు.గత 30 సంవత్సరాల నుండి తామే సాగు చేస్తున్నామని ఆ భూమికి సంబందించి ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుందని కోర్టు ద్వారా వారు ఇంజక్షన్ ఆర్డర్ కూడా పొందినట్టు తెలిపారు.కోర్టులో కేసు నడుస్తున్నా తమపై దాడి చేశారని రజాక్ నుండి ప్రాణభయముందని రంజాన్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ స్థలం పరిశీలన



నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు యాదవ నగర్‌లోని గొల్ల కురుమల కమ్యూనిటీ హాల్ స్థలాన్ని పరిశీలించిన మరింత స్థలం కొనుగోలు చేసి త్వరలోనే కమిటీ హాల్‌తో పాటు ఆత్మగౌరవ భవరం,శాంతినగర్‌లోని మన సంఘం స్థలంలో కొమురెల్లి మల్లన్న భీరన్న గుడి డెవలప్‌మెంట్‌తో పాటు కృష్ణ మందికరం నిర్మించుకోవాలని మాదన్నపేట వాగు దగ్గర మనకుండబడిన యాదవ బంధుమిత్రుల పొలాల చేను కడ వారి సహకారంతో గంగమ్మ గుడి నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని అందులో భాగంగా శుక్రవారం గొల్ల కురుమల యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఆధ్వర్యంలో స్థలాలను పరిశీలించి యాదవ పెద్దలందరి అభిప్రాయంతో ఆత్మగౌరవ భవనం స్థలం సేకరి ంచి త్వరలోనే మనకున్న లక్ష్యసాధన కోసం సంఘటితంగా ముందుకు పోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆబోతు రాజు మాట్లాడుతూ నాపూ నమ్మకంతో యాదవులకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న నాకు ఆత్మగౌరవ భవనం కోసం స్థలం సేకరణ బాధ్యత నాపై ఉంచిన కుల బాంధవులందరికీ సేనార్తులు తెలియ జేసుకుంటూ మనం మన సంఘాన్ని బలోపేతం చేసుకోవడంలో నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ మన స్థలం విసయంలో గాని సహాయ సహకారాలు అందించే విషయంలో గానీ ఇబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. నర్సంపేట మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులు ఆ గ్రామల మండలాల యాదవ సంఘం బాధ్యలకు సహకరించవలసినదిగా కోరారు. ప్రధానంగా గొల్ల కురుమల గొర్రెలను మేపుకోవడానికి కోసం మండలానికి 5 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, నర్సంపేట పట్టణ పెద్ద గొల్ల దూదిమెట్ల మల్లికార్జున యాదవ్, మండల బాధ్యలు బొంకూరి ఓదెల యాదవ్, కుమారసాకవమి యాదవ్, ఒంకూరు భూపాల్, ఆబోతు సతాష్ యాదవ్, మల్లేష్ యాదవ్ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



మండలంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి బాదావత్ విజేందర్ ప్రారంభించారు. అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అమీనాబాద్‌తో పాటు తిమ్మరాయినిపహాడ్‌లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను సొసైటి చైర్మన్ మురహరి రవితో కలిసి ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనేందుకు ప్రభుత్వం ఎప్పుడు సిద్దంగా ఉందన్నారు. మధ్య దళారులను నమ్మి మోసపోవదత్తన్నారు. మోసాలు అరికట్టి రవాణా చార్జీలు తగ్గించి రైతులకు ప్రయోజనం చేకూరేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కావడం జరిగిందన్నారు. అందుబాటులో ఉన్న ఈ కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు సిద్దెన రమేష్, జాటోతు స్వామి, సొసైటి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, కడారి సాయిలు, ఉపసర్పంచ్ ఊరుగొండ లింగస్వామి, డైరెక్టర్లు రవి, వీరారెడ్డి, కొమ్మాలు సొసైటి సీఈవో ఐలయ్య, ఏఈవో రగుపతి, సంపత్ తదితరులు ఉన్నారు.

## మృతుని

# కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతుడి కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన దొంతి కుమారస్వామిగౌడ్ అనే గీతాకార్మికుడు గురువారం రాత్రి అనారోగ్యంతో ఎంజిఎం ఆసుపత్రిలో మృతిచెందాడు. ఈ మేరకు టిఆర్ఎస్ మండల కన్వీనర్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫిలు మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ జడ్పిటిసి రాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాంబాబు, కృష్ణయ్య, భద్రయ్య, సాయిలు, బాషు తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# పూరిగుడిసె దగ్ధం

గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని గుండెంగ శివారు గన్యశక్రుతండాలో బానోతు దేశ్యాకు చెందిన పూరి గుడిసె దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. నిరుపేదలైన దేశ్య కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ఈ ప్రమాదం జరిగిందని సర్పంచ్ రవిసింగ్‌రాథోడ్ తెలిపారు. గుడెసెలో లైట్ కోసం విద్యుత్ కనెక్షన్ కొరకు ఏర్పాటు చేసిన తీగె తెగి నిప్పులు రావడం వల్ల గుడిసె దగ్ధమైందని తెలిపారు. దేశ్యాకు చెందిన గొర్రెలు, ప్రత్తి ఇటీవల అమ్మగా వచ్చిన డబ్బులు రూ.85 వేలు గుడిసెలో ఉండగా అగ్ని ప్రమాదంలో అవి కూడా దగ్ధమయ్యాయని సర్పంచ్ తెలిపారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన దేశ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేసారు.

# మిరప పంటకు తామర పురుగు

గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త

మిరప పంటకు ఆశిస్తున్న తామర పురుగు నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి రాకేష్ తెలిపారు. గూడూరులో శుక్రవారం మిరపతోటను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ తామరపురుగు ఉధృతి గత సంవత్సరం ఉన్నతం తీవ్రంగా ఇప్పుడు లేదని అయితే ఫ్లవర్ త్రిప్స్ ఉనికి మాత్రం కనిపిస్తున్నదన్నారు. పురుగు తొలి పెరుగుదల దశలోనే నివారణ చర్యలు తీసుకోవాలని, ఇందు కొరకు ప్రతి ఎకరాన 40 చొప్పున పసుపు, ఎరుపు, తెలుపు రంగు జిగురు అట్టాలను అమర్చుకోవాలని, ఫివరోనిల్, అసిటమిప్రిడ్, ఇమిడాక్లోప్రిడ్, జంప్, డెలిగెట్, ట్రేసర్ వంటి మందులను మార్చిమార్చి వేపనూనెతో కలిపి పిచికారి చేయాలని సూచించారు. వేరుకుళ్ల గుర్తిస్తున్న రైతులు రెడోమైల్‌గోల్డ్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా కోసైడ్ మందులను వేర్ల తడిసేలాగా పోయాలన్నారు.

# ప్రాణాలను బలిగొన్న ఆర్థిక ఇబ్బందులు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్ వరంగల్ మహానగరంలోని గిర్మాజిపేటకు చెందిన ఓ అందమైన చిన్న కుటుంబ అప్పుల బాధతోచిన్నా భిన్నమైంది. స్వర్ణకార వృత్తిని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఉప్పుల సతీష్, స్రవంతి ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అవడంతో బాధలు దిగమింగుతూ ఇక చేసేదేమీ లేక ఆత్మహత్యే శరణ్యమని తలచి వారి ఇద్దరితోపాటు తమ కుమారిడికి కూడా సైనేడ్ తాగించారు. ఈ పరిస్థితిని గమనించిన చుట్టుపక్కల వాళ్లు వెంటనే ఆస్పత్రికి తరళించగా భార్యభర్తలు మృతి చెందారు. వారి కుమారుడు ఎంజీఎం ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని సామాచారం అత్యంత ధీనస్థితిలో ప్రాణప్రాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని సమాచారం. అత్యంత దీనస్థితిలో మృతి చెందిన సతీష్ స్రవంతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వరంగల్ స్వర్ణకార సంఘం పోచమ్మమైదాన్ జంక్షన్‌లో బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టడంతో కొంతసేపు భారీగా ట్రాఫిక్ జామ్ కాగా సకాలంలో స్పందించిన పోలీసుల జోక్యంతో వారిని ఓదార్చి ప్రభుత్వం ద్వారా మీకు న్యాయం జరుగుతుందని వారికి తెలపడంతో వారు నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఏదైనప్పటికి హఠాత్పరిణామంగా సతీష్ స్రవంతి దంపతుల మృతి చెందడంతో గిర్మాజిపేటలో విషాధ ఛాయలు నెలకొన్నాయి. వీరి మృతికి స్వర్ణకార సంఘం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంఘం తరుపున సంతాపం తెలియజేస్తూ ఇప్పటికైనా ప్రజాప్రతినిథులు స్పందించి ప్రభుత్వం ద్వారా వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించాల్సిందిగా వరంగల్ స్వర్ణకార సంఘం తరుపున వారికి విజ్ఞప్తి చేశారు.




## శివాలయం ఓపెనింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఎఫ్

పర్వతగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరిలోని పర్వతాల శివాలయం ఓపెనింగ్ ఏర్పాట్లను భారీగా చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆఫీసర్లకు, నిర్వాహకులకు చెప్పారు. పర్వతగిరి రిజర్వాయర్ వద్ద శుక్రవారం శివాలయం పనులను ఆర్డీఎఫ్ వ్యవస్థాపకుడు ఎర్రబెల్లి రాంమ్మోహన్ రావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 19న జరిగే గుడి ఓపెనింగ్ చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలిపారు. కాగా గుడి నిర్వాహకులు ఏర్పాటు చేసిన 30 మంది వాలంటీర్లతో పలు విషయాలు చర్చించారు. అనంతరం రిజర్వాయర్ను శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాన్ని స ందర్శింయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోమి, డీఆర్డివో స ంపత్ రావు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ సునీత, డీఈ రమేశ్బాబు, పీఆర్టీఈ బాబురావు, మామునూరు ఏసీపీ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తి గోశాల ఆధ్వర్యంలో గో పంపిణీ

రాయపర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శివశక్తి గోశాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ పదిమంది నిరుపేద రైతులకు 20 లేగదూడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు గోవులను పెంచడం వలన వాటి నుంచి వచ్చే మూత్రం ద్వారా సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి అధిక దుగుబడి పొందవచ్చు. అదేవిధంగా భూసార ం పెరుగు తుంది మరియు గోవులను పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్లు అని పిలుపునిచ్చారు. రైతులు గోవులను పెంచే విధానంలో చూపిస్తున్న ఆదరణ బట్టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ రైతులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కిరణ్, గ్రామ సర్పంచ్ మమతభాస్కర్, గోశాల ప్రతినిధులు మాంజా భాస్కర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో ఎదగడానికి విద్యార్థి దశే కీలకం

**జీవితంలో కష్టపడి చదివి కలలు సాకారం చేసుకోవాలి**

**మద్యం, మత్తు చెడు వ్యసనాలు దూరంగా ఉండాలి**

**కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ**

వరంగల్ క్రైమ్ నవంబర్25ప్రభాతవార్త:

విద్యార్థి దశ నుండే జీవితంలో ఎదగడానికి కృషి చయాలని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఖాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రవైట్ పాఠాశాల విద్యార్థులతో చర్చ గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువతీ యువకులు విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు చేసుకోవాలని విద్యార్థి దశ నుండే సామాజిక జీవిత విలువలపై అవగాహన పెంచు కోవాలని అన్నారు. విద్యతో పాటు జీవితానికి సంబంధించిన లక్ష్యాలను ఎంచుకోని కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని ఈ వయసులో ఎలాంటి తప్పిదం చేసినా జీవితాలు అందాకరం అవుతాయాని గంజాయి, డ్రగ్స్, మద్యం, గుట్కా లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. దురాలవాట్లనుకు దూరంగా ఉండాలని, మంచి చదువు, ఉద్యోగం, మంచి కుటుంబం, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మధ్యంకు మత్తుకు బానిసలుగా మారవద్దని మద్యం మత్తులో జరిగే అనార్థాలను మనం టీవీల్లో సోషల్ మీడియాల్లో చూస్తున్నామని అన్నారు. విద్యార్థి దశ నుండే ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే సమాజంలో మంచి గుర్తింపు తల్లిదండ్రుల కల సాకరం చేసిన వారం అవుతామని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల సిబ్బంది తదితరుతు పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు చేయాలి

**-కిసాన్ కాంగ్రెస్ జిల్లా**

**అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు**

పర్వతగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త



గ్రామాల్లో ధాన్యం కొనుగోలో కేంద్రాలను ఏర్పాటు చేసి పది రోజులు గడుస్తున్న వడ్లు కొనుగోలు చేయకపోవడం చాలా బాధాకరమనీ వాతావరణంలో వచ్చిన మార్పులతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని గోపనపెల్లిలో సొసైటీ కొనుగోలు కేంద్రంలోని రైతులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరుగు తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. రైతులు కోసిన వరి ధాన్యాన్ని రోడ్ల వెంట ఆరబెట్టి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు గేటు వ్యాపారస్థులకు విక్రయించడంతో భారీగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగెస్ యూత్ ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొక్కల ప్రమోద్, అనంతరం గ్రామ కా గ్రెస్ పార్టీ అధ్యక్షులు పెర్వరం దేవేందర్, మేకిరి బిక్షపతి, మెకిరి నాగేశ్వరరావు, జంజిరాల రాములు, బేతి మహేందర్, పర్వరం రాణీ, నీలం ప్రసాద్, గోపనపెల్లి గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున, కాంగ్రెస్ నాయకులు బెల్లం రాజు, ఎండీ పాషా, బెల్లం కుమారస్వామి, గడ్డం రాజశేకర్, నాంపల్లి బిక్షపతి, కాసు రాములు, శ్రీనగర్ గ్రామా పార్టీ అధ్యక్షుడు రామారావు, గ్రామ రైతులు సదా పరుషురాములు రేణుక, నాంపల్లి రాములు ఎల్లమ్మ, నంపెల్లి నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తోట మైదానంపై రాజకీయాలు మానుకోండి

**-సమావేశంలో ఖండించిన**

**ప్రజా ప్రతినిధులు**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్వరంగల్ మహానగరం 22వ డివిజన్ పరిధిలోని తోట మైదానంపై వస్తున్న అసత్య ఆరోపణల నేపధ్యంలోశుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వదంతులను ముక్త కంఠంతో వాటిని ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని దేవాదాయ శాఖ వరంగల్ నగరంలోని దేవాలయ భూముల్లో ఆలయ కళ్యాణ మండాపాలు కట్టాలని ఆలోచన చేసి ఎక్కడైతే దేవాలయ స్థలాలున్నాయో అక్కడ సాయిల్ టెస్ట్ చేయాలని అధికారులను పంపడం జరిగిందని ఆ క్రమంలోస్థానిక మంత్రికి స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రతినిధులకు గాని ఎటువంటి సమాచారం లేదని, ఆ సమయంలో ఎమ్మెల్యే, ఇతర ప్రతినిధులకు గాని ఎటువంటి సమాచారం లేదని, ఆ సమయంలో ఎమ్మెల్యే మునుగోడు ఎన్నికలో ఇంచార్జ్గా వ్యవహరిస్తూ అక్కడ ఉండడం విషయం తెలియగానే దేవాదాయ కమీషనర్తో డిప్యూటీ కమీషనర్తో, అసిస్టెంట్ కమీషనర్తో మాట్లాడి తోట మైదానంలో ఎలాంటి కళ్యాణమండపం అవసరం లేదని వారికి చరవాణి ద్వారా తెలపడం జరిగిందని తెలిపారు. ఆ తోట మైదానంలో ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్, ఓపెన్జిమ్, బతుకమ్మ ఆట స్థలం దసరా ఉత్స వాలకు ఉపయోగించుకునే విధంగానే ఆ మైదానాన్ని వినియోగించుకుంటారని వారు తెలపగా వెంటనే ఆ కళ్యాణ మండపం విషయాన్ని అధికారులు విరమించుకోవడం జరిగింది. ఈ విషయంపై పూర్తి వివరాలు తెలియని కాంగ్రెస్, బీజేపి నాయకులు తమకు తెలిసిందే నిజంగా భావించి రాజకీయం చేస్తూ రోజుకో రాజకీయ పబ్బం గుడుపుకునేందుకు తోటమైదానాన్ని వాడుకుంటున్న వాళ్ల చేష్టలను ప్రజలు గమనించాలని కోరారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా ఎవరో పోసుకున్న ఇసుకను, కంకరను చూపెడుతూ చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ బీజేపి నీచరాజకీయాలను ప్రజలు గమనించాలని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యే నరేందర్పనిచేస్తున్నారని నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుంటే ప్రజల్లో ఎమ్మెల్యేకు పెరుగుతున్న ఆదరణ ఓర్వలేని కొందరు బీజేపి కాంగ్రెస్ నేతలు ఇలాంటి తప్పుడు ప్రచారానికి తెరతీసారని, కాంగ్రెస్బీజేపిలు చేయలేని అభివృద్ధి వరంగల్లో నేడు జరుగతుంది. ప్రజలు తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజుకుమారస్వామి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి, యెలుగం సత్యనారాయణ లీలావతి, గోరంట్ల మనోహర్ , నీలం రాజ్కిషోర్, బొల్లు సతీష్, నంబి మురళి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతతోనే సంక్షేమ పథకాలు దక్కుతాయి

**బిఎన్ఆర్ కెఎస్ అధ్యక్షులు**

**కామల్ల అయిలన్న**

మామునూర్ నవంబర్ 25ప్రభాతవార్త:

కార్మకుల బలం ఐక్యతతోనే ప్రతి కార్మికుడు సంక్షేమ పథకాలు, హక్కులు పొందుతాడని భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న అన్నారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ సలహా, సూచనల మేరకు జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన నెక్కొండ మండల కార్మిక సభకు ముఖ్య అతిధిగా హజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. తాను కార్మికుడిగా ఎదుర్కొన్న సమస్యలు, సంఘ నాయకుడిగా నిలదొక్కుకున్న తీరుతెన్నులు, సంఘానికి ఎదురు అవుతున్న సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్ర స్థాయిలో బిఎన్ఆర్ కెఎస్ సంఘానికిఉన్న విలువలను, సంఘ నియామ నిబందనలను కూలంకషంగా కామల్ల అయిలన్న వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలవలన కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని కార్మికులే ఏకమై ఐక్యతతో సాధించు కోవాలని తెలిపారు. కార్మికుల యొక్క 44 చట్టాలను 4 చట్టాలుగా మార్చి లేబర్ శాఖలోని నిధులను ఇతర పథకాలను మళ్లిస్తూ మోసం చేస్తున్నారని వివరించారు. అన్లైన్ నమోదు తో అసలు కార్మికులకు ఎసరు, ఇన్స్ రెన్స్ లబ్ది లో లేబర్ అధికారుల నిర్లక్ష్యపు దోరణిమరణ లబ్దిస్కీం పెంపు కార్మిక పెన్షన్ లాంటి పలు విషయాలపై కార్మికులకు వివరిస్తూ వీటి సాధనకు ప్రతి కార్మికుడు ఐక్యతతో నిలబడి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నెక్కొండ మండల నూతన కమిటి జిల్లా కమిటిసలహా మేరకు నియమివచారు. నెక్కొండ మండల అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు లింగాల కొమ్మాలు ప్రధాన కార్యదర్శి బండారి రవి కార్యదర్శి కస్తూరి సంజీవ సాయి కుమార్ యాకుబ్ అశోక్ ఏల్లసార్మమి రవి లను ఎన్నుకున్నారుఈ సందర్భంగా అయిలన్న సభను అన్ని విధాలేర్పాటు చేసినందుకు చిలువేరు రాజేందర్ , సంపత్ ను సహకరించిన ప్రతి కార్మికుల ను అభి నందించారు. ఈ కార్యక్రమంల్లో జిల్లా కో కన్వీనర్లు మల్లం రమేష్ తూళ్ళ బాబు సంకినేని కృష్ణ మహ్మద్ జూవేద్ ఎంబాడి నరసిహస్వామి కార్మిక నాయకులు మేకల రాజు సంకినేని రమణకుమార్ మేకల రమేష్ మేకల పవన్ కళ్యాణ్ పోలు సంతోష్ జిల్లా నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్‌కు కొలీజియం వ్యవస్థ ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

కేంద్ర ఎన్నికల కమీషన్ విషయంలో కూడా కొలిజియం వంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం హన్మకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషర్ నియామకంలో కేంద్రం అత్యుత్సాహం ప్రదర్శించిందని స్వయంగా సుప్రీం కోర్టు నియామకాన్ని తప్పు పట్టిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి 8 ఏళ్లల్లో 8మందిని ఎన్నికల కమీషనర్‌లను మార్చిందని అందుకే ఈసీకి కూడా కోలిజియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈసీ, ఈడీ, సీబీఐ, ఐటి లాంటి స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ సంస్థలను మోడి ప్రభుత్వం తన గుప్పిట్లో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలపై ప్రజా ప్రతినిధులపై దాడులను చేయిస్తున్నదని అన్నారు. దానికి ప్రతీగ రాష్ట్రాలు కూడా ఏసీబీ, విజిలెన్స్ వంటి వాటిని ఉపయోగిస్తూ ప్రతి దాడులకు పాల్పడుతున్నాయని తద్వారా దేశంలో ఫెడరల్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ప్రధాని మోడి అధికార పిపాసీల తయారు అవుతున్నారని నిరంతరం పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, రాష్ట్ర నాయకులు టి.వెంకటరాములు, నేదునూరి జ్యోతి, హన్మకొండ జిల్లాల కార్యదర్శులు, కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, షేక్ బాషుమియా, నాయకులు ఆదరి శ్రీనివాస్, మద్దెల ఎల్లేష్, మండల సదా లక్ష్మి, దండు లక్ష్మణ్, ఊట్కూరి రాములు, కర్రె లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసిన చీఫ్ విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



కాజీపేట స్టేషన్ పర్యటనకు విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కలిసి పలు సమస్యలపై సమావేశం నిర్వహించారు. కాజీపేట రైల్వే జంక్షన్‌కు సంబంధించిన ప్లాట్ ఫాంల విస్తరణ, స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు పిరియాడికల్ ఓవర్‌హాలిక్ సెంటర్ మంజూరి, స్థానిక విశ్రాంత ఉద్యోగులు, పనిచేసే ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ డివిజనల్ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అలాగే రైల్వే స్టేడియాన్ని క్రీడాకారులను అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆటో డ్రైవర్లను రుసుం పేరుతో వేదించవద్దని ఇలా 9డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని చీఫ్ విప్ ఎంపితో కలిసి అందజేశారు.

## ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా పోరిక రాజునాయక్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



భారతీయ జనతా పార్టీ సంస్థాగత నియామకాలలో భాగంగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు డా.పోరిక రాజు నాయక్ సంయుక్తంగా హన్మకొండ ఫాతిమ నగర్ ప్రాంతానికి చెందిన కేలోతు నవీన్ నాయక్‌ని బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా హసన్‌పర్తి మండలం కొమటిపల్లి గ్రామానికి చెందిన పోరిక రూప్‌సింగ్‌నాయక్‌ను బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా భూక్య సారయ్య, బిజెపి ఎస్టీ జిల్లా కార్యదర్శిగా నియమించారు.

## ఆర్ట్స్‌కళాశాల అధ్యాపకునికి అంతర్జాతీయ పురస్కారం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు25 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భౌతికశాస్త్ర విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ జె.ప్రశాంత్‌కు చెన్నైలోని అంతర్జాతీయ సైంటిఫిక్, నెట్వర్క్ అవార్డుసంస్థ ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సైన్స్, టెక్నాలజీ పురస్కారాన్ని ఇటీవల చెన్నైలోజరిగిన సమావేశంలో బహుకరించారని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. శుక్రవారం కళాశాలలోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఐలయ్య మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం పరిశోధనపట్ల మక్కువతో ఉండాలన్నారు. కార్యక్రమంలో పురస్కార గ్రహీత డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ కేయూ మాజీ రిజిస్టర్ ఆచార్య బైరు వెంకట్రామిరెడ్డి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తిచేశానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, విభాగం అధ్యాపకులు డాక్టర్ రాజు, డాక్టర్ జితేందర్, ప్రవీన్‌కుమార్, బి.సరిత, ఎ.సరిత, కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కర్ణాకర్‌రావు, సంజీవ్, రమేష్ ప్రశాంత్‌ను అభినందించారు.

## పనిప్రదేశంలో ఏకరూప దుస్తులు ముఖ్యపాత్ర వహిస్తాయి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు25 ప్రభాతవార్త :




పని ప్రదేశంలో ఏకరూప దుస్తులు ముఖ్యపాత్ర వహిస్తాయని వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ నాల్గవ తరగతి ఉద్యోగులు, సంబంధిత ఉద్యోగులకు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో కలిసి పరిపాలన భవనంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులతో పాటు పబ్లికేషన్ సెల్ సంచాలకులు డాక్టర్ మండవ నరసింహారావు పాల్గొన్నారు. 160మంది ఉద్యోగులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## కేయూ డిగ్రీ పరీక్ష రుసుము తేదీల పొడిగింపు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు25 ప్రభాతవార్త :

కేయూ పరిధిలో డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల రుసుము తేదీని నవంబర్ 30వరకు పొడిగించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. 50రూపాయల ఫైన్ రుసుముతో డిసెంబరు 5వ తేదీ వరకు చెల్లించవచ్చునని తెలిపారు. మొదటి సెమిస్టర్ పరీక్ష రుసుముల షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేస్తామని, మిగతా వివరాలను కేయూ వెబ్‌సైట్‌లో సంప్రదించగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ జె.మధుకర్, నరేందర్ సంయుక్తంగా తెలిపారు.




## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

శాయంపేట, నవంబరు25 ప్రభాతవార్త :



మండలంలోని గట్ల కనపర్తి, తహరాపూర్, కాట్రపల్లి, సూర్యనాయక్ తండా, కొప్పుల,గోవిందాపూర్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించఆరు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా రైతువరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తున్న కేసీఆర్‌కు రైతులంతా వెన్నుదన్నుగా ఉండాలని అన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు కనీస మద్దతు ధర కల్పించి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని అన్నారు. రైతులను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో శాయంపేట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, తెరాస మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు టీఆర్ఎస్‌పార్టీ ముఖ్యనాయకులు, అన్నిగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మెప్మా సిబ్బందికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తా

**: ప్రభుత్వ చీఫ్ విప్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



మెప్మా సిబ్బందికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం బల్దియా పరిధిలో 31 డివిజన్ల శాయంపేట పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్లం సమాఖ్యల సర్వసభ్య సమావేశానికి విప్‌తో పాటు మేయర్ గుండు సుధారాణి, లోక్ సభ సభ్యులు పసునూరి దయాకర్‌తలో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చీఫ్ విప్ మాట్లాడుతూ పావలా వడ్డీ అంశంపై పుపాలక శాఖ మాత్యులు కేటిఆర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని రాభోయే నూతన సంవత్సరంలో శాయంపేట మహిళల కోసం కుట్టు మిషన్ శిక్షణను ఇవ్వడమే కాకుండా మీ వ్యాపారం లాభసాటిగా జరిగేలా వివిధ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో ఉండే పిల్లల బట్టలు కుట్టేలా ఆర్డర్స్ కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆరు నెలల క్రితం పురపాలక శాఖ మాత్యులు కేటిఆర్ నగరానికి వచ్చి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గార్మెట్స్ ఇండస్ట్రీ కంపెనీలు, కేరళాకు చెందిన కేటెక్స్‌ను మనకు అందించడం జరిగిందని, ఇట్టి కంపెనీలలో మహిళలకు అనేక రకాలైన ఉపాధి అవకాశాలు లభియని మేయర్ లోక్ సభ సభ్యుల సహకారంతో కంపెని వారికి ఇక్కడికి తీసుకొచ్చి అనేక రకాలైన నైపుణ్యాలను నిరుద్యోగ, ఔత్సాహిక వమిళలకు నేర్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ విప్ మేయర్ ఎంపిలను, ఆర్‌పిలు శాలువాలతో సత్కరించి మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డీఎంసి రజితా రాణి, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ శిల్పా, టీఎంసి రమేష , సీవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అంగన్ వాడి సమస్యలను పరిష్కరించాలి

*నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త*



అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి కమీషనర్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం భారతి మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వృద్ధాప్యం, అనేక రకాల ఆరోగ్య సమస్యలతో చాలా మంది మరణించారన్నారు. అదేవిధంగా జనవరి 2వ తేదిన జరిగిన గ్రేడ్-2 సూపర్‌వైజర్ నియమకాలపై హైకోర్టులో వేసిన కేసు ఈ రోజు తీర్పు వచ్చిన సందర్భంగా అభినందనలు తెలిపి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి విలాసకవి, నిర్మల, కోశాధికారి ఎం.వేదవతి, ఉపాధ్యాక్షులు బి.రమాదేవి, ఎం. అరుణ, సహాయ కార్యదర్శులు మోటపోతుల కృష్ణకుమారి, రాష్ట్ర నాయకులు ఎల్లమ్మ, వీరమణి, రజిత, రేణుక, రమతార, దాడి అరుణ, నాగలక్ష్మి, సుజాత, సురేఖ, అరుణ, సంధ్య, రజిత, సుశీల, రాజ్యలక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణం కోసం స్థల పరిశీలన

*నల్లబెల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం ఇటీవల మూతపడిన ఎస్సీ హాస్టల్, ప్రాంగణాన్ని పరిశీలించినట్లు ఎంపిడివో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నిరూపయోగంగా ఉన్న బీసీ వసతి గృహ ప్రాంగణాల్లో గ్రామస్తుల కోరిక మేరకు క్రీడ ప్రాంగణ నిర్మాణం కోసం చదును చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత కొంత కాలంగా ఈ ప్రాంగణాన్ని క్రీడా ప్రాంగణంగా ఉపయోగంలోకి తేవాలని తమ దృష్టికి పలువురు తీసుకొచ్చారని దీనికి అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో కార్యాలయ అధికారులు పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త*

మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన చల్ల బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి శుక్రవారం కుటుంబ సభ్యులు మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డిలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అడిగి పరామర్శలో మండల పార్టీ అద్యక్షుడు చుక్క రమేష్, నాయకులు జాటోతు సంతోష్‌నాయక్, నల్లబెల్లి సుదర్శన్,౽ ప్రభాకర్, పెంచాల సతీష్, వడ్డెపెల్లి కృష్ణ, గోగుల ప్రభాకర్‌రెడ్డి, గుర్తూరి కిరణ్, గొట్టెముక్కల సంజీవరెడ్డి, ఆవాల సంపత్‌రావు, బాబురావు, పిండి అనిల్, ౨ ఉన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత: తహసీల్దార్ మంజుల

*నల్లబెల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*

18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరు నమోదు చేయించుకొని తప్పనిసరిగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బూత్ లెవల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 26, 27వ తేదితో పాటు డిసెంబర్ 3, 4వ తేదిలలో కొత్త ఓటరు నమోదు, ఓటరు లీస్టులో చేర్పులు, మార్పులు సవరణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి సంబందించి బీఎల్‌వోలకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు బీఎల్‌వోలు ప్రజలకు అవగామన కల్పించడంతో పాటు ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమాల



ద్వారా సూపర్‌వైజర్లు, డిప్యూటి తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ రాజేంద్రప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ సలీమ్‌పాషా, ఏఎస్‌వో, అనిల్‌లు కొనసాగుతారని ఆమె తెలిపారు. ఇందులో అన్ని గ్రామాల బూత్ లెవల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

*దుగ్గొండి, నవంబర్ 25, ప్రభాతవార్త*

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జిల్లా అమోచోర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శానబోయిన రాజ్‌కుమార్, యాదగిరి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న వరంగల్ జిల్లా సీనియర్ పురుషుల మహిళల, రెజ్లింగ్ ఎంపిక పోటీలు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను వచ్చే నెల 1న హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే వరంగల్ జిల్లా క్రీడాకారులను ఎంపిటిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫ్రీస్టైల్ విభాగంలో 57, 61, 65, 70, 74, 79, 86, 92, 97, 125 విభాగంలో గ్రీన్ రోమన్‌లో 55, 60, 63, 67, 72, 77, 82, 87, 97, 130 కిలోల విభాగంలో జరుగుతాయన్నారు. మహిళా ఫ్రీస్టైల్ విభాగంలో 50, 53, 55, 57, 59, 62, 65, 68, 72, 76 కేజీలలో ఎంపికలు జరుగుతాయన్నారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఒరిజినల్ పుట్టిన తేది తెలంగాణతో పేరు కలిగి ఉన్న ఆధార్‌కార్డుతో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 9010134792ను సంప్రదించాలన్నారు.

## ఏఐటియుసి తెలంగాణ ర్రాష మహాసభలను జయప్రదం చేయండి

*నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త*

ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక నర్సంపేట ఏఐటిసి ఆఫీసులో నిర్వహించాలని రాష్ట్ర మహాసభలు యాదగిరి గుట్ట సమీపంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని గుంపెల్లి మునీశ్వర్ కార్మికులకు పిలుపునిచ్చారు. డివిజన్ అధ్యక్షులు ఎడ్ల నాగులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐటియుసి జిల్లా జనరల్ సెక్రటరి గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక వర్గ ఏర్పాట్లకు ప్రతినిధ్యం వహిస్తూ మొట్టమొదటి కార్మిక సంఘం 1920 సంవత్సరంలో ఏఐటియుసి స్థాపిబడినది. స్వాతంత్ర సంబర యోదులు లాల జగపతి రావు, బాలగంగాధర్ తిలక్, జవహర్లలో నెహ్రూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌తో పాటు ఆనాటి కమ్యూనిస్టు కార్మిక సంఘాల నాయకులైన లాస్‌ఏ డాంగే ఇంద్రజిత్ గుప్తా పార్వతి, కృష్ణాన లబ్ధి ముఖందం సేవా మహేంద్రా లాంటి పోరాట యోధులు సాధించిన



సంఘము ఏఐటియూసి 44 కార్మిక చట్టాలను పోరాటాలు చేసి సాధించిన ఘనత ఏఐటియుసి సంఘానికి దక్కిందని కేంద్రంతో ఉన్న బిజెపి ప్రభుత్వము 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని కార్మిక సంఘాలు శ్రమదోపిడికి గురి చేస్తుందని గుబ్బల మునీశ్వర్ డిమాండ్ చేశారు. ఈ నెల 27, 28, 29 యాదగిరి గుట్టలో జరుగు ఏఐటియుసి రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర లక్ష్మయ్య, కనమల్లు, ఎల్లబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది

*ఖానాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త*

అటవీ హక్కులు అండ్ పోడు భూముల సర్వేపై ఖానాపూర్ మండలంలో నిర్వహించిన గ్రామ సభలలో ఎమెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 ప్రకారం పోడు భూముల సర్వేపై ఖానాపురం మండలం బుధరావుపేట, మనుబోతుల గడ్డ గ్రామాలలో నిర్వహించిన పోడు భూముల సర్వే గ్రామ సభలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోడు వ్యవసాయ ంపై కొన్ని సంవత్సరాలుగా ఆదారపడి బతుకుతున్న గిరిజన మరియు గిరిజనేతరులకు ఏదో ఒక పద్ధతిలో హక్కులు కల్పించాలని కేసీఆర్ చేస్తున్నటువంటి సంకల్పానికి ఈ రోజు మరో మెట్టు ఎక్కుతున్న గిరిజనులకు మరియు గిరిజనేతరులకు శుభాకాంక్షలు తెలియజేసు



కుంటున్నాను. ఇందులో ఏమైన అభ్యంతరాలు ఉంటే రైతులు ఆర్డీవోకి దరఖాస్తు చేసుకోవచ్చు. అందులో కూడా మేకేమన్నా అభ్యంతరాలు ఉంటే



జిల్లా స్థాయి కమిటీకి దరఖాస్తు పెట్టుకునే వెసులుబాటు తెలంగాణ ప్రభుత్వం మీకు కల్పించింది. నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 878 మంది పోడు భూముల సర్వేకి సంబంధించిన దరఖాస్తులు పెట్టుకోలేదు. ఆ వివరాలన్నింటినీ సేకరించి ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ఇప్పుడైతే దరాఖాస్తు పెట్టుకున్న వారి భూములను సర్వే చేయడం జరుగుంది. తరువాత దరఖాస్తు పెట్టుకొని వారి ధరఖాస్తు స్వీకరణ తెలంగాణ ప్రభుత్వం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పోడు భూములకు ఆర్‌వోఎఫ్‌ఆర్ చట్టాన్ని అనుసరించి ధరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్క రైతు అభ్యర్థనను పరిశీలనలోకి తీసుకొని అందులోనే అర్హులను గుర్తించి డిసెంబర్‌లో పట్టాలు ఇవ్వాలని ఆదేశించడం సరిగింది. నర్సంపేట నియోజకవర్గంలో 7500 మంది ధరఖాస్తు పెట్టుకుంటే అందులో 50శాతం మంది గిరిజనులకు 50 శాతం మంది గిరిజనేతరులు ఉన్నారు. గిరిజనులు కాకుండా బీసీలు, ఎస్సీలు ఎవరైనా కానీ అప్లై చేసుకున్న ప్రతి ఒక్క పేద రైతుకి న్యాయం జరగాలని దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ ఇలాంటి పథకాలను చేయడం జరుగుతుందన్నారు.

## టాస్క్ ఫోర్స్ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

### ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్
### ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి శిరుప సతీష్

**ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త :**

ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు అమలు తీరును పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన జిల్లా అకడమిక్ టాస్క్ ఫోర్స్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, జిల్లా ప్రధానకార్యదర్శి శిరుప సతీష్ కుమార్‌లు అన్నారు. తొలిమెట్టు అమలులో భాగంగా కాంప్లెక్స్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తున్న ప్పటికీ అదనంగా మరల జిల్లా అకడమిక్ టాస్స్ ఫోర్స్‌లను ఏర్పాటు చేయడం సరైంది కాదని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్టీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా మౌళిక వసతులు, అదనపు బోధన సిబ్బందిని నియమించకుండా తొలిమెట్టు కార్యక్రమాన్ని ఎలా విజయవంతం చేస్తారని వారు ప్రశ్నించారు. జిల్లా అకడమిక్ టాస్క్ ఫోర్స్ ఉత్తర్వులను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. బహుళ తరగతి, బహుళ విషయ బోధన సాధ్యం కాని సమయంలో బోధనేతర పనులు వీటన్నింటిని పరిగణలోకి తీసుకోకుండా కేవలం కాంప్లెక్స్ స్థాయి నుంచి విద్యాశాఖ కార్యదర్శి వరకు పర్యవేక్షణ తీరుతో తీవ్ర ఒత్తిడి చేయడం తగదన్నారు. మంచి కార్యక్రమాల అమలుకు సహకరిస్తామని కాని దానికి అవసరమైన వనరులు సంఘాలతో చర్చించి సమకూర్చి స్నేహపూర్వక వాతావరణంలో అమలయ్యేలా చూడాలని వసతులు కల్పించకుండా సంఘా అభిప్రాయాలు తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటూ ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, గోవిందరావుపేట మండల అధ్యక్షులు జన్ను శ్యామ్సన్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## షర్మిలకు వినతి ఇచ్చిన ముంజాల

**ములుగు, నవంబర్ 25, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన యూనివర్సిటిని ఏర్పాటు చేసేలా తమవంతు కృషి చేయాలని వైఎసా ్సఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ శుక్రవారం వినతి పత్రం అందించారు. ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ములుగు వచ్చిన సందర్భంగా ఆమెను కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ 2014 విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట ప్రకారం ములుగు గట్టమ్మ వద్ద గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చి తుంగలో తొక్కారని, కావాలని కాలయాపన చేస్తున్నారని ఆయన తెలిపారు. గిరిజన యూనివర్శిటీ కోసం స్థలం సేకరణ కూడా పూర్తయిందని, జాకారంలోని వైటిసి భవనంలో తరగతులు నిర్వహిస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఆయన వెంట నాయకులు బొచ్చు సాంబయ్య, కిరణ్ కుమార్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు వరం డబుల్ బెడ్ రూం ఇండ్లు

### -సంక్షేమ పథకాల అమలులో దేశంలో తెలంగాణ నెంబర్ వన్
### -పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూర్ ప్రభాతవార్త:**

నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు వరం లాంటిదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని నాంచారి మాదూర్ గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇండ్లను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర సంక్షేమ పథకాల అమలు పట్ల వివిధ రాష్ట్ర నాయకులు, ముఖ్యమంత్రులు కితాబు ఇవ్వడంతో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడం గర్వించదగ్గ విషయంగా అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల బాగోగులకై అను నిత్యం ఆలోచిస్తున్న వ్యక్తి అని ఆయన అన్నారు. కేంద్రం వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు పెడుదాం అంటే కేసీఆర్ నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మీటర్లు పెట్టనివ్వనని కేంద్రం మెడలు వంచిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రైతుబంధు పథకంలో రైతులకు ఉపయోగం జరుగుతున్నాదని కేంద్రం వడ్లు కొనకుండా ముహం చాటేసినా మనం రైతులకు ఉపయోగకంగా వడ్లను కొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశింక, జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంత, పీఏసీఎస్ చైర్మన్ వారి ప్రసాద్, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఎండిపి అంజయ్య, సర్పంచ్ గుంటక యాదలక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యువతకు మార్గదర్శకం పియంఇజిపి జిల్లా కలెక్టర్ శంశీంక

**తొర్రూర్ ప్రభాతవార్త:**

యువత ఉపాధి కల్పనకు పియంఇజిపి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలోని జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కలెక్టర్ మట్లాడుతూ.. స్వయం ఉపాధి కల్పన కొరకు చిన్న తరహ పరిశ్రమలు లఘు పరిశ్రమల స్థాపకులు యువతకు రూ.50 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్ర, పీఏసీఎస్ చైర్మన్ కక్కిరాల హరిప్రసాద్, జయం సత్యనారాయణ, ఈడీ బాలరాజు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**పాలకుర్తి, నవంబరు25 ప్రభాతవార్త :**

చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి చనిపోయిన యాదగిరి కుటుంబాన్ని ఆదుకోవాలని మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ అన్నారు. మండలకేంద్రానికి చెందిన మత్స్యకార సొసైటీ సభ్యుడు యాదగిరి మృతిచెందడంతో శుక్రవారం యాదగిరి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ యాదగిరి కుటుంబానికి తక్షణసాయంగా రూ.5వేలు, ఆరులక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని అన్నారు. మత్స్యకారులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం మత్స్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయనవెంట సొసైటీ గ్రామ అధ్యక్షుడు దాసరి మధు, కార్యదర్శి అశోక్, వార్డుసభ్యుడు లక్ష్మణ్, రమేష్, రాజా, చిట్యాల సోమన్న, వెంకన్న, యాకన్న, శ్రీహరి, నర్సయ్య, మనోహర్, నర్సింహా పాల్గొన్నారు.




## మవోయిస్టు సానుభూతిపరుల అరెస్టు

**వెంకటాపురం(నూగూరు),నవంబర్25,ప్రభాతవార్త:**

మవోస్టులకు సహకరించే ఐదుగురు సానుభూతిపరులను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఇదే విషయంపై శుక్రవారం నాడు స్దానిక



పోలీస్‌స్టేషన్‌లో సిఐ కాగితోజు శివప్రసాద్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండల పరిధిలో బోధపురం గ్రామం తిప్పాపురం జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనీఖీలు నిర్వహి స్తుండగా పెంకవాగు గ్రామనికి చెందిన సోడి నర్సింహారావు, సోడి లక్ష్మయ్య, సోడి కాంతమ్మ, బోడిగ గజేందర్, మడె సూరిబాబు అనే వ్యక్తులు అనుమా నస్పద స్ధితిలో పట్టుకోని వారిని విచారించగా విచారణలో వారు 2018 నుండి ప్రభుత్వ నిషేదిత మవోయిస్టు పార్టీ భావాలకు ప్రేరింపబడి సానుభూ తిపరులుగా చేరి మిలీషీయ సభ్యులుగా పదోన్నతిపోంది ఏరియా కార్యదర్శి సుధకర్‌ను తరుచూ కలుస్తు మవోయిస్టుపార్టీ చెప్పిన పనులు చేస్తు వారి అదేశాల మేరాకు చత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని ఉట్లపల్లి అటవీప్రాతంలో వీరు వెళ్ళి అక్కడ మవోస్టుపార్టీకి చెందిన నాయకులను కలిసి కోన్ని కరపత్రాలు డిశంబర్‌లో జరిగే పిఎల్‌జిఏ వారోత్సావాలు సంబందించినవి తీసుకోని వస్తు తనీఖీల్లో ఉన్నా పోలీసులను చూసి పారిపోతుండగా అదుపులోకి తీసుకున్నాము అని వీరిని రిమాండ్ చేసి కోర్టులో హాజరుపర్చునున్నట్లు తెలిపారు. అలాగే నిషేధిత మవోయిస్టుపార్టీకి, నాయకులకి సహకరించవద్దని వారు చట్టవ్యతిరేఖ కార్యకలపాలకు పాల్పడుతున్నారు అన్నారు ఈసమావేశంలో అయతోపాటు ఎస్సైలు జి.తిరుపతి, ఆర్.అశోక్‌లతోపాటు స్దానిక పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## ఎల్లారెడ్డి పల్లెలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### రైతుల సంక్షేమమే కేసిఆర్ లక్ష్యం
### జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్

**వెంకటాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి పల్లె, లక్ష్మీదేవిపేట, పాలంపేట గ్రామాలలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో భద్రకాళి గ్రామ సంఘం, పాలంపేట లో జనయిత్రి మహిళా సంఘం, లక్ష్మీదేవిపేట బాలాజీ ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గిట్టు బాటు ధర పొందాలని ఆమె అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు, సిసి ఐలయ్య, ఉప సర్పంచులు మార్క జయశంకర్, సోమిడి సుధాకర్, సిసి జ్యోతి, మహిళ సంఘం సభ్యులు రేణుక, సుమలత, వినోద, ప్రమీల, రైతులు పాల్గొన్నారు.



# పోటీల్లో సత్తా చాటిన కస్తూర్బా విద్యార్థినీలు



**చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త**

స్థానిక కస్తూర్బాగాంధీ విద్యార్థినీల జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటారని ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి పేర్కొన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో కళా ఉత్సవ్ 2022 పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న గురుకులానికి చెందిన ఎం.అంజలి, ఝాన్సీ, తనూజలు సత్తా చాటారన్నారు. అంజలి బొమ్మల కొలువు విభాగంలో రాష్ట్ర స్థాయికి, ఝాన్సీ జానపద నృత్యంలో జిల్లా స్థాయిలో రెండో బహుమతి, తనూజ క్రాఫ్ట్ విభాగంలో జిల్లా స్థాయిలో రెండో బహుమతి గెలుచుకోవడం జరిగిందన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థినీలు ఉపాధ్యాయినీలు తేజస్విని, మంజుల, సంధ్య, సబిత, సరస్వతి, దేవిక, నాగరాణి, మౌనికలు అభినందించారు.

**సిద్దార్థ గురుకుల విద్యాలయంలో....**

కాగా చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులంద హైస్కూల్ విద్యార్థులు మరోసారి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో కడెం అఖిల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఫోక్ సాంగ్ విభాగంలో అఖిల్, తన సత్తా చాటారన్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయిక ఎంపికైన విద్యార్థిని శుక్రవారం ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీశ్వర్, రమేష్, వీరాచారి, వెంకటేశ్వర్లు, కొండపర్తి కృష్ణమోహన్, వల్ల వేణు, ప్రదీప్, విష్ణు, భద్రు, కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ భరోసా కేంద్ర భవన నిర్మానానికి శంఖుస్థాపన

## మహిళల భద్రతకు సీఎం కేసీఆర్ అత్యంత ప్రాదాన్యత

## రాష్ట్రంలో ఆరాచకాలు చేస్తే ఉపేక్షించేది లేదు

## భరోసా కేంద్ర నిర్మాణశంఖు స్థాపనలో ఎర్రబెల్లి

**వరంగల్ క్రైమ్ నవంబర్ 25ప్రభాతవార్త:**

వరంగల్ పోలీస్ కమిషపరేట్ పరిధిలో భారోసా కేంద్ర నూతన భవన నిర్మాణానికి శంకు స్దాపన కార్యక్రమంలో మంత్రి దయాకర్ రావు, ప్రభుత్వం చీఫ్ విఫ్ దాస్యం వినయ్ భాస్కర్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎంపి పసూనూరి దయాకర్, పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి ముఖ్య అతిధిలుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భరోసా కేంద్రం ఏర్పాటుతో పాటు ప్రజల్లో మూర్పులు తీసుకురావాలి. అత్యాచారాలు చేసేవాళ్ళ పై కఠినంగా వ్యవహరించాలని రాష్టంలో పోలీసు వాళ్ళు చాకచక్యంగా, పటిష్టంగా పని చేస్తున్నారు. ప్రభుత్వం కూడా వారికి అదే స్దాయిలో విస్తృత అధికారాలు ఇచ్చి గౌరవం కూడా కల్పించింది. మహిళల విషయంలో గతంలో ఆరాచకాలు జరిగేవి కినీ ఇప్పుడు అలాంటి ఫిర్యాదులు దాదాపు రావడం లేదు. మహిళలకు భరోసా కేంద్రలకు రాకుండా చూడాలి వచ్చినా వారికి అన్ని విధాల సాయం చేయాలి. పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటు అంగన్ వాడి కేంద్రల ద్వారా వారికి అన్ని రకాల తోడ్పాటు అందిస్తున్నాం. అరాచకాలు చేసిన వారిని ఉపేక్షించకుండా దోషులకు వారం రోజుల్లో శిక్షలు వేసింది ఈ వరంగల్ లోనే మహిళలపై ఎలాంటి అఘాయిత్యలు, దాడులు జరిగినా 24 గంటల్లో దోషులను పటుకుని శక్షిస్తున్నారు. ఈ రోజు మహిళ భద్రత కోసం భరోసా కేంద్రం కోసం నూతన భవన నిర్మాణాన్ని శంఖు స్దాపన చేసుకోవడం సంతోషం తెలంగాణ రాష్టం ఏర్పడినప్పటి నుంచి మహిళా రక్షణ ధ్యేయంగా షీ టీమ్స్, భరోసా కేంద్రాలు సఖి కేంద్రాలు పెట్టి దేశానికి రోల్ మోడల్ చేశారు. ఫ్రెండ్లీ పోలీస్ గా మన తెలంగాణ పోలీస్ పని చేస్తున్నారు. మహిళలు తమ పై జరుగుతున్న అత్యాచారలు, దాడుల గురించి చెప్పుకోవడానికి ఈ షీ టీమ్స్, భరోసా కేంద్రోలు తోడ్పుడుతున్నాయి. ఇలాంటి వంటి కోసం జెమిని ఎడిబుల్స్ ముందుకు రావడం సంతోషం. మహిళలు తమ సమస్యలు చెప్పుకునే ఫ్రెండ్లీ కేంద్రాలు మహిళా పోలీస్ స్టేషన్లు, భరోసా కేంద్రాలు ఉన్నాయి కొంత మంది పిల్లలను చెత్త కుప్పల్లో వేస్తున్నప్పుడు వారిని రక్షించేందుకు, అలాంటివి చేయకుండా ఉండేందుకు ఐసీడీఎస్ వాళ్ల అనేక వాహనాలుపెట్టి పరిక్షిస్తున్నారు. ఎవరైనా కూడా మీ పిల్లలు మీకు వద్దు అనుకుంటే వారిని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా భరోసా కేంద్రాలు ఊయలలు పెడుతున్నాం అందులో వదిలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ప్రావీణ్య, ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీసీపీలు అశోక్, జెమిని సంస్ద ప్రతి నిధులు చంద్ర శేఖర్‌రెడ్డి, అనురాగ్ శర్మ, నగర డీసీపీలు కె. పుష్పా రెడ్డి, కె. వెంకటలక్ష్మి, వైభవ్ గైక్వడ్ పాల్గొన్నారు.



# కోల్ ఇండియా వ్యాప్తంగా చర్చలకు సిద్ధం కావాలి..

## తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య



**గణపురం, నవంబర్ 25, ప్రభాతవార్త**

కోల్ ఇండియా వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు చర్చలకు సిద్ధం కాఆవలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య అన్నారు. ఈనెల 30న కలకత్తాలో జరిగే 11వ వేతన సమావేశానికి జాతీయ కార్మిక సంఘాలు కోల్ ఇండియా వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చి చర్చలకు పోవాలని జాతీయ సంఘాలను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో గట్టయ్య మాట్లాడుతూ..పురోగతి లేని 11వ వేజ్‌బోర్డు చర్చలు 10వ వేతనకాలం పరిమితి ముగిసి 17నెలలు అయినప్పటికీ ఇప్పటికీ 6దపాలుగా చర్చలు జరిగినప్పటికీ వేజ్‌బోర్డు సమస్య పరిష్కారం కాలేకపోయిందని, ఆలస్యం కావడానికి జాతీయ కార్మిక సంఘాల ఐక్యత కావడమే కారణం అని అడుక్కుంటే కార్మిక హక్కులు గాని వేతనాల పెరుగుదల గాని పరిష్కరించే దిశలో కేం, రాష్ట్ర ప్రభుత్వాలు లేవని సింగరేణి చరిత్రలో పోరాటాలు లేనిది ఊహక్కు కూడా సాధింపబడలేదని చరిత్ర చెబుతుందని అన్నారు. జాతీయ కార్మిక సంఘాలు ప్రాంతాయ సంఘాలు బేదాలు లేకుండా దేశ వ్యాప్తంగా కోల్ ఇండియాలో సమ్మెకు పిలుపునివ్వాలని అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఈదుర్మార్గమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పన్నుల రూపంలో, రాయల్టీల రూపంలో, టాక్స్‌ల రూపంలో వేల కోట్లు వసూలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగ సంస్థ అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను దారి మల్లించి ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల నుండి సింగరేణికి రవాలసిన బకాయిలను మాత్రం ఇవ్వకుండా ఇప్పించకుండా కాలయాపన చేస్తూ సింగరేణి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నదని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ఎట్టి పరిస్థితులలో ప్రైవేటీకరణ చేయబోమని చెప్తూనే కోల్ ఇండియా వ్యాప్తంగా 500వందల బొగ్గు పరిశ్రమలలో 4బ్లాక్‌లకు ప్రైవేట్ టెండర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతునన దొంగ నాటకాలు తన ప్రైవేటీకరణ విధానాలకు కార్పోరేట్ యాజమన్యాలతో కుమ్మక్కై బొగ్గగని కార్మికుల వేతన ఒప్పందాల్లో ఎటువంటి పురోగతి లేకుండా కేవలం మూడు శాతం, ఏడు శాతం 10శాతం అంటూ చర్చలను సాగిసిఉ్తన్నదని, బొగ్గు పరిశ్రమల్లో కార్పోరేట్ల శక్తి పెరిగనందున వేతన ఒప్పందాల చర్చలను కార్పోరేట్లు నియంత్రిస్తున్నాయని, చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నాయని, నిత్యావసర వస్తువులు, సరివస్ చార్జీలు పెంచిన కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి పెరిగిన ధరలకు పడిపోయిన రూపాయి విలువకు అనుగుణంగా పెంచాల్సిన వేతనాలను నిర్ణయించకపోవడం వలన నిజ వేతానాలు పడిపోయి కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి కాబడతారని, జాతీయ కార్మిక సంఘాలు తమ సంస్కరణ వాహ విధానాలు, ఆర్థిక వాద పోరాటాలు కార్మికుల రాజకీయ చైతన్యాన్ని మొద్దుబారి, ప్రయివేటీకరణపై మొసలి కన్నీరు కారుస్తున్న కేసిఆర్, సింగరేణిలో ప్రయివేటీకరణను రద్దు చేయాలని, గుర్తింపు ప్రతానిధ్య సంఘాల ఉదాసీనత కేంద్ర,రాష్ట్ర ప్రభుతనఆవల ప్రయివేటీకరణ వేగవంతానికి బలపరిచే విధంగా ఉంటున్నాయన్నారు. సింగరేణీ కార్మికుల ఓట్లు సీట్లు తప్ప మరే ధ్యాసలేదని, వీరి రంగు కార్మిక వర్గం తమ పోరాట శక్తి ద్వారా బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఉపాధ్యక్షుడు దాసరి జనార్ధన్, నాయకులు నామల శ్రీనివాస్, రాళ్లబండి బాబు, వి.రవి, శ్రీధర్, నరసన్న, పులిపాక శేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## డీపీఎం దయాకర్




**నల్లబెల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త**

ఆన్‌లైన్ డేటా పెండింగ్‌లో బ్యాంకు లింకేజి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీపీఎం దయాకర్ ఆదేశించారు. మండల కేంద్రంలోని శుక్రవారం మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య కార్యాయలంలో అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన చిన్న సంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీపీఎం దయాకర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థిక పరిపృష్టిని పెంపొందించుకొని ఎక్కువ శాతం పొదుపులు వచ్చే విధంగా చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్ అకౌంట్, గ్రేడింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. వీపీఆర్‌పి ఆన్‌లైన్ బ్యాంకు లింకేజి ఎఫ్‌పీజీ గ్రూప్స్ సర్వే క్లస్టర్ మార్కెటింగ్ గురించి చర్చించి సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండేవిధంగా కృషి చేయాలని ఆయన పాలక మండలికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీబీవో ఆడిటర్ వెంకట్, అనూష, రమ, సీసీఎస్‌లు కవిత, పద్మ, రవితో పాటు వీవోఏ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# యోగా ఆసనం..... ఎంతో ఆరోగ్యం

## బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగు

## పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం మెరుగు పడేది

## విద్యా బోధన, క్రీడాలు, రుచికరమైన భోజనం పెట్టాలి

## ఆశ్రమ పాఠశాల పర్యవేక్షణ అభివృద్ధికి చర్యలు కరువే

## ఐటీడీఏ అధికారులు ఎల్లవేళల పర్యవేక్షణ చేయాలి

## హాస్టల్ నిద్రలో ఎమ్మెల్యే సీతక్క



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

యోగ ఆసనం చేయడం వలన విద్యార్థులకు ఎంతో ఆరోగ్యం అని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్‌దోర ఆధ్వర్యంలో రోజుకి ఒక ఆశ్రమ పాఠశాలను సందర్శించి హాస్టల్ నిద్రను చేస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని మేడారంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు. ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి విద్యార్థులతో పాటు బాస చేసారు. ఉదయం 5:30 గంటలకు బాలికలతో పాటు వాకింగ్ చేసారు. 7:30 గంటలకు యోగా ఆసనం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాలికలు చదువుతోపాటు సామాజిక పరిజ్ఞానం నేర్చుకోవాలి అన్నారు.

అప్పుడే ప్రతిభవంతులుగా ఎదుగుతారని తెలిపారు. హాస్టల్ నిర్వహకులు బాలికలకు సరైన పౌష్టికాహారం పెట్టినప్పుడే ఆర్యోగంగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులతో పాటు పుస్తక పాఠనం చేశారు. పలు అంశాలను బాలికలకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వండిన ఆహారన్ని పరిశీలించారు. హాస్టల్ వార్డెన్ చక్కగా చూసుకోవాలని, ఆహారంలో లోటుపాట్లు చూడాలని అన్నారు. విద్యార్థులు ఎదిగితేనే దేశ భవిష్యత్తుకు వెలుగు అని ఇస్తారని సూచించారు. ఐటిడిఏ అధికారులు కూడా ఆశ్రమ పాఠశాలలను ఎల్లప్పుడూ పర్యవేక్షణ చేస్తూ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

లేనిచో ఆశ్రమ పాఠశాలలో సమస్యలు నెలకొని కుంటు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సరోజన, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అబ్బాక వెంకన్న, సమయ్య, గడ్డం స్వరూప, ఇందుజ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ భోగేశ్వర స్వామి
# శాంతి కళ్యాణ మహోత్సవం
## పాల్గొన్న కార్పోరేటర్లు

**పోచమ్మమైదాన్, నవంబర్ 25, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహనగరం 24 వడివిజన్ మట్టేవాడ పరిధిలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ భోగేశ్వరస్వామి ఆలయంలో జరిగినటువంటి స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి స్థానిక డివిజన్ కార్పోరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, 13వ డివిజన్ కార్పోరేటర్ సురేష్‌జోషి, వాసవి క్లబ్ గవర్నర్ దాచేపల్లి సీతారాంలకు ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ ముఖ్య నాయకులు శివరాజ్, కిరణ్ మధన్ ఆలయ ఈఓ రత్నాకర్ రెడ్డి, అర్చకులు అనిల్ శర్మ, ఆలయ కమిటీ మెంబర్స్, డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.



# సీపీఐ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు
## ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతం... రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

ప్రజా ఉద్యమాల ద్వారా పార్టీ బలోపేతం కోసం నూతన ఉత్తేజం కొసం రాజకీయ శిక్షణ తరగతులను సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో పోచమ్మమైదానంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలను చైతన్యం కోసం ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని దేశంలో రాష్ట్రంలోని ప్రజలను ఉత్తేజపరుస్తూ సీపీఐ పార్టీ పుట్టి 95 సంవత్సరాలు కావస్తుందని, భూమి కోసం ఎన్నో ప్రజా పోరాటాలు చేస్తూ ఇళ్లు లేని నిరుపేదలందరిని సమీకరిస్తూ భూ పోరాటాలు చేస్తూ దున్నే వాడిదే భూమి ఉండే వాడిదే ఇళ్ళు అనే నినాదంతో ప్రభుత్వ భూములను కబ్జా దారులు కబ్జా చేస్తుంటే వాళ్లను ఎదురిస్తూ ఆ భూములను నిరుపేదలకు పంచుతూ వారికి గుడిసెలు వేయిస్తూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పోరాటం సాగిస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా మన జాతి సంపద అతి కొద్ది మంది చేతుల్లో ఉండే విధంగా కోట్ల రూపాయలకు అధిపతులైన కార్పోరేట్ శక్తులకు ధారదత్తం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేఖ విధానాల కోసం పోరాడుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల ప్రజాస్వామ్య శక్తుల ఐక్యత ద్వారా పాలకులపై ఒత్తిడికి నూతన ఒరవడి నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ యూసుఫ్, సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ సభ్యులు మేకల రవి, జిల్లా కార్యదర్శి రమేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాష్ మియా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుస్స రవీందన్, వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, వరంగల్ జిల్లా క ఆర్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, గుండె బద్రి, లాదెల్ల శరత్ ఎఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు
## తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

మత్స్యకారుల బతుకుల్లో కొత్త వెలుగులు నిండాయని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గ్రేటర్ వరంగల్‌లోని దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువు, గుండు కోట చెరువుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చెరువలో చేపలు వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చెరువులను పునరుద్ధరించి చెరువులకు కొత్త కళ తీసుకొచ్చారని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి చెరువులే ఆధారం అని ఆ చెరువులను బాగు చేయడం ద్వారా కులవృత్తులకు సీఎం కేసీఆర్ పునర్జీవం పోశారన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం చెరువలో చేపపిల్లల పంపిణీ



ద్వారా మత్స్యకారులు ఆర్థిక పరిపుష్టి సాధించి వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సురేష్‌కుమార్ జోషి, కావటి కవిత రాజుయాదవ్, చింతాకుల అనిల్ కుమార్, మాజీ కార్పోరేటర్ బయ్యస్వామి బైరబోయిన ఉమ దామోదర్ యాదవ్, బోగి సువర్ణ సురేష్, సంగరబోయిన చందర్, రాష్ట్ర నాయకులు చింతాకుల సునిల్ కుమార్ మత్స్యకార సొసైటీ ప్రతినిధులు, జిల్లా నాయకులు మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి, నీలం రాజ్ కిషోర్, సోల రాజు, గణపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోట మైదానం కబ్జాకు అధికార పార్టీ ప్రయత్నం
## దేవాదాయ శాఖ స్థలాలు కబ్జాకు యత్నించడం సిగ్గు చేటు
## ప్రజా సౌకర్యాల నిమిత్తం మైదానాలకు రక్షణ అవసరం
## వరంగల్ తూర్పు బిజెపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు



**వరంగల్ నవంబర్25ప్రభాతవార్త:**

నగరంలో ఆటస్థలాల మైదానలు రోడ్డు చెరువు స్థలాలు కబ్జా చేయడం అధికార పార్టీ నాయకులకు పరిపాటిగా మారిందని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే వరంగల్ తూర్పు ఇంచార్జి కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం గోపాల స్వామి గుడి తోట మైదానంలోని దేవాదాయశాఖ భూములపై ప్రభుత్వం అక్రమ మార్గంలో టీఆర్ఎస్ నాయకులకు కట్టడాలు కట్టించి లీజుకు ఇచ్చే కుట్ర పన్నుతుందని తూర్పు బిజెపి శ్రేణులతో కలిసి మైదాన స్థలాంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కాలక్షేపానికి ఆటస్థలాలు విలువైన భూములను లీజు పేరుతో కబ్జాలు చేయడానికి టీఆర్ఎస్ అక్రమాలకు పాల్పడుతుందిని అన్నారు. వారం రోజుల క్రితం దేవాదాయ శాఖ కొన్ని దేవాలయాల స్థలాలు నిర్మాణాలు చేపడుతున్నదని అందులో గోపాల స్వామి తోట మైదానంలో కళ్యాణ మండపం కు టెండర్లు పిలుస్తున్నట్లు దేవాలయ శాఖ అధికారిక ప్రకటన చేశారు. ఇది విలువైన స్థలం నగర నడిబొడ్డులో ఉన్నది ఆ పరిసరా ప్రాంతలలో ఆరు డివిజన్ల ప్రజలు ప్రస్తుతం ఆ స్థలంలో బతకమ్మ దసరా ఉత్సవాలు ఉదయం పూట వాకర్సు విశాలవైన ప్రదేశంలో పెద్దలు యువకులు అంతా వ్యాయామకు అనువైన ప్రదేశం అదే రకంగా ఆ డివిజన్లో ప్రజల వారివారి ఆరోగ్య అవసరాల కోసం ఆడుకుంటున్నారు. టీఆర్ఎస్ నాయకులు కార్యర్తలు మేమే కళ్యాణ మండపాన్ని అడ్డుకుంటున్నామని చెప్పడం విడ్డూరకరంగా ఉందని పాలక మండలి తీర్మాణం కార్యనిర్వహక అధికారికి తెలియకుండా భూసార పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశించారు. ఎలాంటి నిర్మాణాలు ప్రభుత్వము దేవాదాయ శాఖ చేపట్టినా బిజెపి పక్షన అడ్డుకుంటామని ప్రజల అవసరాల కోసమే ఉండేలా చూస్తామని ఎలాంటి కట్టడాలు నిర్మించానప్పుడు పోలీసుల పహరా ఎందుకని నిర్మాణానికి సంబంధించిన బిల్డింగ్ మెటీరియల్ ఎందుకు ఉన్నట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియార్ నాయకులు ఆకారపు మెహన్, సముద్రాల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, కొత్తపల్లి రాజేష్, గోగికార్ అనిల్‌కుమార్, సురేష్, అశోక్, లక్ష్మణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ భద్రకాళి దేవస్థానంలో వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాలు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

తెలంగాణ రాష్ట్రం నందు కాకతీయుల రాజధాని ఏకశిలానగరం అయిన వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పరమపావనమైన పుణ్యక్షేత్రమగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానము నందు వేంచేసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి భక్తులు పిలిస్తే పలికే దేవుడుగా భక్తులను ఆగ్రహించుచున్నాడు. స్వామివారిని ప్రతి మంగళవారం అనేక మంది భక్తులు దర్శించి, విశేష అభిషేక, అర్చనాదులు జరపడంతో పాటు ప్రతి సంవత్సరం మార్గశిర శు॥ షష్టి రోజు శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన యాగానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయన కార్యనిర్వాహణాధికారి కే.శేషు భారతి మాట్లాడుతూ ఈ క్షేత్రంలో శ్రీ సుబ్రహ్మణ్య యాగము పాంచాహ్నికముగా జరిపి కళ్యాణోత్సవం జరుపుట ద్వారా ఈ క్షేత్రమునకు ఒక అపూర్వమైన సంస్కార ప్రాప్తి కలుగుట తద్వారా ఈ క్షేత్ర భక్తజనమునకు సమస్త మానవాళికల సకళాభ్యుదయ నిశ్రేయసప్రాపినత కలుగునని సత్సంకల్పముతో స్వస్తి శ్రీ చాంద్రమాన శుభకృత్నామ సం॥ మార్గశిర శు॥ విధియ శుక్రవారం తేది : 25-11-2022 నుంచి సుభ్రహ్మణ్య షష్టి మంగళవారం తేది : 29-11-2022 వరకు శ్రీ సుబ్రహ్మణ్య యాగ పురస్కృత శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవము అత్యంత వైభవోపేతంగా జరుపబడుచున్నది. కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# అర్చకుల సమస్యలపై తూర్పు ఎమ్మెల్యేకు వినతి



**పోచమ్మమైదాన్, నవంబర్ 25, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లాలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఆలయమైన శ్రీ గోవిందరాజుల గుట్ట దేవాలయంలోని ఉప ఆలయంలో దూప దీప నైవేద్య పూజా కార్యక్రమాలు నిర్వహించే అర్చకులు గత కొంతకాలం సమస్యలతో బాధపడుతున్నారని సమస్యలను పరిష్కరించాలని స్థానిక కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, అర్చకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఎమ్మెల్యే నరేందర్‌కు వివరించగా స్పందించిన ఆయన తప్పకుండా వారి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ కుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదినారాయణ, సంగినేని దేవేందర్, బోళ్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక నూతన ఓటర్ల జాబితా సవరణ-2023

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రత్యేక నూతన ఓటర్ల జాబితా సవరణ-2023లో భాగంగా నేడు(శనివారం) రేపు(ఆదివారం) అలాగే డిసెంబరు 3,4(శని,ఆది)వ తేదీల రోజున అందరు బూత్‌లెవల్ అధికారులు తమ తమ పోలింగ్‌కేంద్రంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఈసందర్భంగా మీరు మీ పేరు ఓటరు జాబితాలో నమోదు అయినది లేనిది అక్కడ చూసుకోవచ్చునని, నమోదు కానట్లయితే ఫారం-6(కొత్తగా ఓటరు నమోదుకు) ద్వారా అక్కడే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఏమైనా అభ్యంతరములు ఉన్నట్లయితే (తొలంగిపుల కొరకు) ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, ఏమైనా తప్పులు ఉన్నట్లయితే ఫారం-8(సవరణలు, ఓటుబదిలీ) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. మీ ఓటును ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రమునకు నియోజకవర్గం పరిధిలో మార్చుకొనుటకు, ఇతర నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గంనకు కూడా బదిలీ చేసుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ఓటుహక్కు ఉన్న ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



## ప్రపంచమేధావి డాక్టర్ బీఆర్.అంబేద్కర్..-ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు25 ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానివాడని ఆనాడు కులవివక్షతతో బడిలో ఉపాధ్యాయులు ఆయనను వెనుకబెంచీలో కూర్చో పెట్టేవారని అన్నారు. పట్టుదలతో చదివి న్యాయశాఖ మంత్రిగా పనిచేస్తూ మహిళల హక్కులకొరకు పదవిని త్యాగం చేశారని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావి అయ్యారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకొరకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, జిల్లా నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.



# జనగామలో కోనోకార్పస్ చెట్లతో ప్రజల ఆరోగ్యానికి పొంచి ఉన్నముప్పు

**-హరితహారం పేరుతో కోట్లరూపాయలు వృథా**

**- రోడ్డు డివైడర్ల మధ్యలో ఉన్నచెట్లను తొలగించాలి**

**- సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్**

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :

జనగామ పట్టణంలో అడుగడుగునా కోనోకార్పస్ మొక్కలు వీటినే బార్బోసా జాతిమొక్కలు(విషపు మొక్కలు) అని కూడా అంటారు... హరితహారం పేరుతో ఇష్టారాజ్యంగా అంతటా నాటించారు. ఈ మొక్కలతో ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి పెనుముప్పు ఉండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ మేరకు శుక్రవారం జనగామ పట్టణంలోని స్థానిక సీపీఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సభ్యులు బాల్నె వెంకటమల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. అందంగా ఉంటాయని విషపూరితమైన కోనోకార్పస్ మొక్కలు విచ్చలవిడిగా నాటడం వల్ల శ్వాస సంబంధ రోగాలు, ఎలర్జీ, ఇతర చర్మవ్యాధులు పెద్దఎత్తున ప్రబలే అవకాశం ఉందని, ఇప్పటికే కొన్నిచోట్ల ప్రజలనుంచి విమర్శలు రావడంతో వరంగల్, జహీరాబాద్, ఇతర మున్సిపాలిటీలలో వాటిని తొలగించే పనిలో ఉన్నారని, జనగామలో మాత్రం ఎందుకు తొలగించట్లేదో అర్థం కావడంలేదన్నారు. హరితహారం పేరుతో ఇష్టమున్నట్లు జరిమానాలు వేసిన అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడంలేదని వారు విమర్శించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులకు ఎన్నికోట్ల జరిమానా వేయాలని, ఎంత మంది బాధ్యులు అవుతారని ప్రశ్నించారు. ఎవరు ఇవి ఆరోగ్యానికి మంచివని నిర్ధారించారని, వాటికి ఏశాఖలు సర్టిఫికెట్లు ఇచ్చాయని ప్రశ్నించారు. జనగామలో ఇప్పటికైనా విషపూరితమైన కోనోకార్పస్ చెట్లను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత అధికారులపై ప్రజాప్రతినిధి మున్సిపల్ చైర్మన్‌పై ఉందని అన్నారు. కమిషనర్ ఇప్పటికైనా రోడ్డు డివైడర్ పనులుపూర్తిచేయించి ప్రజల ఆరోగ్యం కాపాడాలన్నారు. అలాగే జనగామ హెడ్‌పోస్టాఫీసు వద్ద దుమ్ముతో అను నిత్యం దుకాణాదారులు ఇబ్బందిపడుతున్నారని సమస్యపై ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు మొక్కలను తొలగించి దుమ్ము ధూళిని అరికట్టకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణకమిటీ సభ్యులు ఎండి.అజారుద్దీన్, కళ్యాణం లింగం, పందిళ్ల కళానయణి, పల్లెల లలిత, దూసరి నాగరాజు, చీర రజిత, కొండ వరలక్ష్మి, భ్రూషపాక విష్ణు, మారేడు వినోద్, కళ్యాణం కళ్యాణ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అయ్యప్ప పడిపూజ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాకేంద్రంలోని బాణాపురం శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో మార్గశిరమాసం మొదటి శుక్రవారము రోజున అయ్యప్ప నామస్మరణతో దేవాలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. అయ్యప్ప నామస్మరణతో అయ్యప్ప మాలధారులు భజనలో పాల్గొనగా దేవాలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ కాసోజు రాజేశ్వరాచార్యుల ఆధ్వర్యంలో ఒరుగంటి సంతోష్‌కుమార్ గురుస్వామి జన్మదినోత్సవం సందర్భంగా పడిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా పడిపూజకు అయ్యప్పమాలధారులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేసి వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలు గురుస్వాములు, మాలాధారులు కాసోజు చిన్నాస్వామి, యాదగిరి సాయిప్రసాద్‌స్వామి, ధర్మపురి శ్రీనివాస్‌స్వామి, రేవంత్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

**-స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో కిరాణం వ్యాపారి దిడ్డి సత్యనారాయణ ఆయన సతీమణి శారద, కుమారుడు తరుణ్, కుమార్తె డా.స్వాతి ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో మండలంలోని పామునూరు, నమిలిగొండ, శివునిపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వాముల శరణుగోషతో, భక్తిపాటలతో పూజస్థలం మారుమ్రోగింది. అయ్యప్ప విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. 18మెట్లకు శాస్త్రోకంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి మహాఅన్నదానం చేశారు.



## అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా వెల్ఫేర్ అధికారిణి జె.జయంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా ప్రిన్సిపాల్ కోర్టు జడ్జి శైలజ, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఏసీపీ కొత్త దేవేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో జడ్జి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న హింసలు, సమస్యలు గుర్తించి వాటిని సఖి సెంటర్ ద్వారా పరిష్కారం చూపడం, లేదా రాజ్యాంగంలో ఉన్న చట్టాల ద్వారా న్యాయం పొందవచ్చునన్నారు. ప్రస్తుతం సమాజంలో లింగ వివక్షత లేకుండా మహిళలు అన్నిరంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లుతూ సమస్యలను అధిగమిస్తున్నారన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లాలో ఉన్న సఖీ కేంద్రం ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి భరోసా కల్పించడం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థాయి వరకు అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జమున మాట్లాడుతూ ఏ సమస్యలైనా ధైర్యంగా, ఓపికగా పరిష్కరించుకోవాలని, తొందరపడకుండా జీవితాన్ని సరిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పార్క్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ప్రమీల, మున్సిపల్ కమిషనర్ రజిత, డీఎస్ఓ రోజారాణి, డీఎం సంధ్యారాణి, సీడీపీవో రమాదేవి, సఖిసెంటర్ కోఆర్డినేటర్ రేణుక, ఏసీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.




## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్, వృద్దులకు దుప్పట్లు పంపిణీ

పాలకుర్తి, నవంబరు25 ప్రభాతవార్త :

మండలంఒలని గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య తల్లి రామానుజమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె జ్ఞాపకార్థం చుక్కా రామయ్య ఫౌండేషన్‌కు అందించిన 70వేల విలువగల బాడీ ఫ్రీజర్‌ను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జీపీకి అందచేశారు. అదేవిధంగా గూడూరు, గోపాలపురం, నర్సింగాపురం,కిష్టపురం, జానకిపురం గ్రామాల వృద్ధులకు, వికలాంగులకు సుమారు 200మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంపట్ల తగుజాగ్రత్తలు అవసరమని, ప్రతీ ఒక్కరు కూడా సేవాభావం కలిగి ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమురయ్య, ఎంపీటీసీ రాజేశ్వరి, విజయ్‌కుమార్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, సీఐ విశ్వేశ్వర్, ఎస్ఐ శ్రీకాంత్, లయన్స్‌క్లబ్ బాధ్యులు రాఘవరావు, చంద్రశేఖర్, మహేందర్,యాకయ్య, విజయ్, వేణుగోపాల్, సారంగపాణి, రమేష్,నర్సయ్య, సతీష్, మహేందర్ పాల్గొన్నారు.






# రక్షణ చర్యలు పాటిస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

**-ఏఎమ్మార్ మైన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి**

**-ఏఎమ్మార్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు**




*మల్హార్‌రావు, నవంబర్ 25, ప్రభాతవార్త*

ప్రతి కార్మికుడు రక్షణ చర్యలను తూచ తప్పకుండా పాటించాలని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండలకేంద్రమైన తాడిచర్లలో గల ఏఎమ్మార్‌లో 5వ వార్షికోత్సవ వేడుకలను ఏఎమ్మార్ ఎండి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మైన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గత పది రోజులుగా కంపెనీలోని కార్మికులతో నిర్వహించిన క్రీడా విజేతలకు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి కాఇర్మకుడు రక్షణ చర్యలు తూచ తప్పకుండ పాటిస్తూ సంస్థ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. అదేవిధంగా కార్మికులకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, హెచఆర్ డిజిఎం రవి కుమార్, సేఫ్టీ అధికారి సురేష్ బాబు, వీటిసి మేనేజర్ ఆర్‌సి రెడ్డి, హెచ్ఆర్ సిబ్బంది, అప్పారావు, అమర్నాథ్ రెడ్డి, గంగు నాయకుడు, కార్మికులు పాల్గొన్నారు.

## మన ఊరు-మనబడి పనుల పరిశీలన

*మల్హార్‌రావు, నవంబర్ 25, ప్రభాతవార్త*



మన ఊరు - మనబడి పథకం కింద చేపట్టిన పనులను జాప్యం లేకుండా చేపట్టి పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి అవినాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొయ్యూరు ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ప్రహరీ గోడ, టాయిలెట్స్ నిర్మాణం తదితర మర్మతు పనులను ఎంపిడిఓ నర్సింహమూర్తితో కలిసి పరిశీలించారుచారు. మన ఊరు -మనబడి పథకం కింద చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రమేష్ పాల్గొన్నారు.

# కోనంపేటలో క్షుద్ర పూజల కలకలం

*మహముత్తారం, నవంబర్ 25, ప్రభాతవార్త*



మహముత్తారం మండలంలోని కోనంపేట వాటర్ గ్రిడ్ వద్ద క్షుద్ర పూజల కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తులు పసుపు కుంకుమ అన్నం ముద్దలు, నల్లని నాటుకోడి ఇతర సామాగ్రితో ఆకులతో అల్లిన ఇస్తారకులో రోడ్డుపై వేయడంతో సమీప గ్రామాల ప్రజలు భయంగుప్పిట్లో ఉన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం దినదినాభివృద్ధి చెందుతుంటే మరో పక్క మారుమూల అటవీ గ్రామాలు మూఢ నమ్మకాల ఊబి నుండి బయటకు రావడం లేదనే దానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇప్పటికే ఈప్రాంతంలో అనేకమార్లు ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయని గ్రామస్థులు తెలిపారు. గురువారం, ఆదివారం రాత్రి వేళల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, తెల్లవారు జరిగిన వాటిని చూసి జనం భయానికి లోనవుతున్నారని పలువురు తెలిపారు. గతంలో ఇలాంటి మూఢనమ్మకాలపై సంబంధిత అధికారులు కళాజాత బృందాలతో అవగాహన కార్యక్రమాలు చేపట్టే వారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు మరోమారు పునరావృతం కాకుండా మూఢనమ్మకాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## అర్హులైన వారు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*మల్హార్‌రావు, నవంబర్ 25, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ఎస్సీ నిరుపేద రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పిఎం అజయ్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పోరేషన్ ఈడి మల్లయ్య సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ జనాభా మెజార్టీ ప్రతిపాదికగా తీసుకొని ప్రవేశపెట్టిన పిఎం అజయ్ పథకంలో ఎంపికైన వల్లెంకుంట గ్రామంలో ఎంపిడిఓ నరసింహమూర్తితో కలిసి ఎస్సీ కార్పోరేషన్, ఇరిగేషన్ అధికారులు సర్పంచ్ శనిగరపు రమేష్ అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతులకు అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడారు. పథకానికి ఎలా దరఖాస్తులు చేసుకోవాలి, అర్హులు, ఉపయోగాలు, నియమాలు తదితర వివరించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నరేష్, రైతులు పాల్గొన్నారు.

# ఆదివాసీ నాయకపోడ్ గ్రామ కమిటీ ఎన్నిక

**-గ్రామ కమిటీ అధ్యక్షునిగా బీసుల నాగరాజు**

*మహముత్తారం, నవంబర్ 25, ప్రభాతవార్త*



మహముత్తారం మండలంలోని పోలారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉట్లపల్లిలో ఆదివాసీ నాయకపోడ్ గ్రామ కమిటీ ఎన్నికను శుక్రవారం నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం, డివిజన్ అధ్యక్షుడు గాదె రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఉట్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా బీసుల నాగరాజు, ఉపాధ్యక్షునిగా పిట్టల అశోక్, ప్రధాన కార్యదర్శిగా కాల్వపల్లి రజనీకాంత్, కోశాధికారిగా కండెల రాజశేఖర్, సహయ కార్యదర్శిగా పిట్టల స్వామి, ప్రచార కార్యదర్శిగా నాగిడి రాజబాపు, సంయుక్త కార్యదర్శిగా దయ్యం గణేష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ కోశాధికారి ఏరినేని దేవరాజు, మాజీ సర్పంచ్ కాల్వపల్లి లక్ష్మయ్య, నాయకపోడ్ కులస్థులు గుంటి లక్ష్మయ్య, రాంనేని వెంకట్రాజం, గాదె శ్రీను, అరవండి సారయ్య, బీసుల రాజయ్య తదితరులు ఉన్నారు.

## పెట్రోల్ దాడికి గురైన మహిళ మృతి

**-నిందితునిపై మర్డర్ కేసు నమోదు**

*మల్హార్‌రావు, నవంబర్ 25, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల ఎస్సీ కాలనీకి చెందిన కన్నూరి కవిత(30) అనే వివాహితపై ఇదే గ్రామానికి చెందిన కేశారపు మహేష్(32) అనే వివాహితుడు అక్టోబర్ 26న పెట్రోల్‌తో దాడిచేసి నిప్పంటించగా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, కొయ్యూర్ పోలీసులు తెలిపారు. మృతురాలి సోదరి శారధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెట్రోల్ దాడి చేసిన నిందితుడిపై 307సెక్షన్ అటెంటూ మర్డర్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. బాధితురాలు శుక్రవారం ఉదయం చనిపోవడంతో 307సెక్షన్ నుంచి 302మర్డర్ కేసుగా నమోదు చేసినట్లు కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు.

# చెక్కులను పంపిణీ చేసిన జెడ్పీటీసీ సాగర్

*చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త*



మండలంలోని జడల్‌పేట, భావుసింగ్‌పల్లి, కొత్తపేట, గోపాల్‌పూర్ గ్రామాలలో లబ్దిదారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ చెక్కులను జెడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్యలు శుక్రవారం పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మీ పథకం నిరుపేద కుటుంబాలకు వరం వంటిదని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా బాధితులకు ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, సర్పంచ్‌లు నారాయణ రావు, గజ్జి రవి, దుప్పటి రంజిత్, శ్రీనివాస్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గణపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉత్పత్తి ఉత్పత్తి సాధన కోసం కృషి చేయాలి

*భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*

నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కేటికే 1వ గనిలో లక్ష్యాలను చేదించుటకు ఏమైనా ఆటంకాలు ఉంటే వాటిని అధిగమించుటకు కృషి చేయాలని సూచించారు. ఎస్‌డిఎల్ యంత్రాల పని గంటలకు పెంచుటకు తగు చర్యలు తీసుకోవాలని, ఉత్పత్తిని పెంచుటకు ఉద్యోగులందరికి అవగాహన కల్పించాలని కోరారు. ఉద్యోగులు అధిక సంఖ్యలో విధులకు హాజరు కావటం లేదని ప్రతి రోజు విధులకు హాజరు అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని



కోరారు. ఏరియా సేఫ్టీ అధికారి జిఎల్ ప్రసాద్, గని మేనేజర్ బి వెంకట్రావ్, సేఫ్టీ ఆఫీసర్ ఎస్ఎన్ పాండే, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, సీనియర్ పీవో క్రాంతి, యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, మోటపులుకుల రమేష్ పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన జీఎం

*భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ప్రాంతీయ స్థాయి క్రీడలను జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. పట్టణంలోని సింగరేణి బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో క్రికెట్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం, గౌరవ క్రీడల కార్యదర్శి జి రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ పాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన చైర్ పర్సన్

*భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డు సుభాస్‌కాలనీ మేయిన్ రోడ్‌లో రూ. 12 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజి పనులను చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ ప్రారంభించారు. కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ అద్యక్షత వహించగా పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి బిబి చారి, కో ఆప్షన్ మెంబర్ వజ్రమణి, టిఆర్ఎస్ నాయకులు కట్ట నరసింహాచారి, బాస్కరి సుధాకర్, మచ్చ భద్రయ్య, పందిల్ల రమేష్, దాసరి బ్రాహ్మరెడ్డి పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయదారుడుపై పీడియాక్ట్ కేసు నమోదు

*చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త*



గుడుంబా విక్రయదారుడు లావుడ్య వెంకటేష్‌పై పీడి యాక్ట్ నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాన్సింగ్‌లు తెలిపారు. మండలంలో తొలిసారిగా పీడియాక్ట్ నమోదు కావడంతో గుడుంబా విక్రయదారుల గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయి. ఎక్సైజ్ పోలీస్ తెలిసిన ప్రకారం..మండలంలోని పాసిగడ్డ తండాకు చెందిన లావుడ్య వెంకటేష్ అనే వ్యక్తి గుడుంబా విక్రయిస్తూ పటుట్బడినట్లు తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు అతనిపై కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. అతనిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంకటేష్‌పై పీడియాక్టు కేసు నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ మాన్సింగ్‌లు తెలిపారు. మండలంలో తొలిసారి పీడియాక్ట్ కేసు నమోదు కావడం సంచలనం కలిగించింది.

## సమ్మెకు పిలుపు ఇచ్చి చర్చలకు పోవాలి

*భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*



వేజ్‌బోర్డు అమలులో జాప్యం అవుతున్నందున ఈనెల 30న జరుగునున్న చర్చలకు ముందు సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపు ఇవ్వాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య అన్నారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ 10వ వేతన ఒప్పందం కాలపరిమితి ముగిసి 17 మాసాలు గడచినప్పటికి ఇప్పటి వరకు 6 దఫాలుగా చర్యలు జరిగినా వేజ్ బోర్డు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. సింగరేణి చరిత్రలో వేజ్‌బోర్డును జాప్యం చేయటం సరికాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యల వలన కార్మికుల హక్కులు హరించివేయటం జరుగుతుందని అన్నారు. జాతీయ సంఘాలు తమ విధానాలను మార్చుకొని సింగరేణిలో ప్రవేటీకరణ విధానంను రద్దు చేయాలని లేని పక్షంలో కార్మికుల ఆగ్రహంకు గురి కాకతప్పదని అన్నారు. ఈ నెల 30న కలకత్తాలో జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో వారికి చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలని కోరారు. బొగ్గు గని కార్మికులకు ఐటి రద్దు చేయాలని, సింగరేణి సంస్థకు రావల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. నాయకులు దాసరి శ్రీనివాస్, నాయల శ్రీనివాస్, బాబు, రవి, శ్రీదర్, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించాలి

*భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*

జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పధాకాలను ప్రజలలో ప్రచారం నిర్వహించాలని జిల్లా పౌరసంబందాల శాఖ అధికారి వి శ్రీధర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కాటారం మండలం జూదరావుపేట్, నేతకాని ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న కళాజాత కార్యక్రమంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి జాగృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్‌లు కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసి అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ

*భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ ఎన్నికైంది. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అద్యక్షుడుగా గొండ రాజసమ్మయ్య, ఉపాద్యక్షుడుగా మిట్టపల్లి సంతోష్, కార్యదర్శిగా కావేటి నరేష్, జాయింట్ సెక్రటరిగా బానోత్ భూపాల్, కోశాధికారిగా నల్ల ప్రభాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఆల్లి సురేష్, కలవేన జగదీష్, ముఖ్య సలహాదారులుగా కాటం బాస్కర్‌రెడ్డి, గౌరవ అద్యక్షులుగా సజ్జనపుస్వామి, వెన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, ముద్దసాని కిరన్, రేకందార్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

## కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

*చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన మృతుడు గంగాధరి సాంభయ్య స్మారకార్థం అతని కుమారుడు సివిల్ సప్లై గోడం ఇంచార్జ్ గంగాధరి రాజు కబడ్డీ క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తనవంతు కృషి చేస్తానని రాజు ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వేల్పుల రాజకుమార్, కటుకూరి కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురమ్మ కుటుంబానికి పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ పరామర్శ

*గణపురం, నవంబర్ 25, ప్రభాతవార్త*

మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ రామంచ చంద్రయ్య తల్లి రామంచ కొమురమ్మ శుక్రవారం మరణించగా సింగిల్ విండో చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి కొమురమ్మపార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. డైరెక్టర్ చంద్రయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు. ఈపరామర్శలో చైర్మన్ వెంట స్థానిక సర్పంచ్ రామంచ భద్రయ్య, నాయకులు ఉన్నారు.

## పిజి కళాశాల భూమి కబ్జాకు గురవుతుంది

**- కాపాడాలంటూ ఎంపీకి విన్నవించుకున్న విద్యార్థి సంఘాలు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 25, ప్రభాతవార్త:*

ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సర్వే నెం.287 లో సుమారు 7 ఎకరాల భూమిని ప్రభుత్వ యూనివర్సిటీ పిజి కళాశాలకు ఇవ్వగా ఇప్పుడు ఆ భూమి కబ్జాకు గురవుతుందని అలాంటి స్థలాన్ని కాపాడాలంటూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థి సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగంధర్, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ధరావత్ భాస్కర్ నాయక్, తెలంగాణ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు చిత్తారి సోమన్న, ఎస్టీవిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోతు చందూలాల్, మొలకల నరేష్‌లు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ మాలోత్ కవితకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ కళాశాలకు స్థలం కేటాయించి నాలుగు సంవత్సరాలవుతున్నా ఇప్పటికీ రెవెన్యూ అధికారులు హద్దులు గుర్తించకుండా, యూనివర్సిటీ అధికారులకు అప్పగించకుండా కొంతమంది భూకబ్జాదారులు రెవెన్యూ అధికారుల సహకారంతో గుడిసెలు వేసుకోవడం జరుగుతుందన్నారు. ఆ గుడిసెలను తొలగించకుండా వాటికి ఇంటి నెంబర్లు ఇస్తూ, విద్యుత్ సౌకర్యం కూడా కల్పించటం జరుగుతుందని, ఇదంతా మున్సిపల్, రెవెన్యూ అధికారుల సహకారంతోటే జరుగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జర్పుల సురేష్, యాకన్న, పాల్గొన్నారు.



## ఖైదీల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- సబ్‌జైల్ సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 25, ప్రభాతవార్త:*

ఖైదీల ఆరోగ్య భద్రతకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా సబ్‌జైల్ సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సబ్‌జైలులో జిల్లా ఆరోగ్య అధికారుల సహకారంతో ఖైదీలకు ఎయిడ్స్, హెపటైటిస్ బి రక్తనమూనాలను సేకరించారు. రక్త పరీక్షల అనంతరం హెపటైటిస్ బి, సి నెగటీవ్ వచ్చినవారికి వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్మెట చంద్రశేఖర్ మాట్లాడుతూ జైలులో ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి నెల విచారణ ఖైదీలకు షుగర్, బిపి వంటి సాధారణ పరీక్షలతో పాటు దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్నవారికి మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటుచేసి తగిన వైద్యం అందచేస్తున్నామన్నారు. అదేవి ధంగా శీతాకాలంలో వచ్చే చర్మ సంబంధిత అంటురోగాల పట్ల ఖైదీలకు వైద్యులు సూచనలు అందించారు. జైలు ఆవరణలో మొక్కలు, చెట్లు పెంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని, అట్లే ఖైదీల శరీర ధారుఢ్యం కోసం యోగా, ఆటలతో పాటు వారి మానసికోల్లాసానికి ధ్యానం, పుస్తకపఠనం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం స్టేట్ కో ఆర్డినేటర్ శంతన్ రామరాజు, జైలు అధికారులు రవీందర్, సదా నిరంజన్‌తో పాటు వైద్యాధికారులు లక్ష్మణ్, దేవేందర్, రమేష్, నూతన్, అశ్విని, రాధాభాయి, ఇఫ్తికార్ మహ్మద్, దూద్య, వెంకన్న,పాల్గొన్నారు.



## కుటుంబ నియంత్రణ ఆపరేషన్ తప్పనిసరి

**- వేసక్టమీ పక్షోత్సవాలలో**

**జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త:*

సమాజంలో మగవారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఏరియా ఆసుపత్రి నందు వేసక్టమీ పక్షోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ అంశంపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భార్యాభర్తలు ఒరిద్దరు సంతానం కలిగిన తర్వాత ఇక సంతానం వద్దు అనుకుంటే మగవారు కోత, కుట్టులేని నోస్కల్‌పల్ వేసక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలన్నారు. కేవలం 5 నిమిషాలలో ఈ ఆపరేషన్ సులువుగా పూర్తవుతుందని దీంతో ఎలాంటి ఆటంకాలు కలగవన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు వెంకట్రాములు, అంబరీష, రాజ్ కుమార్, సూపర్వైజర్లు వడ్డెబోయిన శ్రీనివాస్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## రైతుహక్కుల సాధనసమితి జిల్లా అద్యక్షులుగా సూత్రపు రాజు

*గార్ల, నవంబర్25 ప్రభాతవార్త:*

తెలంగాణ రైతుహక్కుల సాధన సమితి మహబూబాబాద్ జిల్లా అద్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సూత్రపు రాజును రాష్ట్ర కమిటి నిర్ణయం మేరకు నియమించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రరాజధాని హైదరాబాద్ పట్టణంలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రాష్ట్రకమిటి సమావేశంలో ఎంపిక చేయడం జరిగిందని నూతనంగా ఎంపికైన సూత్రపురాజు తెలిపారు. ఈసమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అద్యక్షులు కొమ్ము ప్రేమ్‌సాగర్, రాష్ట్ర అద్యక్షులు జి.బాబు ముఖ్యఅతిథులు పాల్గొని ఎంపిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతు రైతు సమస్యల, హక్కుల సాధనకై నావంతుగా విధిగా కృషి చేస్తానని, జిల్లా పరిధిలో సంఘం బలోపేతానికి సంఘం నియమనిబంధనలకు అనుగుణంగా నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేస్తు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి సంఘం జిల్లా అద్యక్షులు ఎంపిక చేసిన రాష్ట్ర కమిటికి, సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా కమిటి సభ్యులకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



## సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి- డా॥ రవి

*మరిపెడ, నవంబర్ 25, ప్రభాతవార్త:*

అర్హత కలిగిన బోదకాలు గ్రస్తులు ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో జరిగే సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని డా॥ రవి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో బోదకాలు గ్రస్తులకు స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ స్క్రీనింగ్ టెస్టులు చేయించుకున్నవారు మీ సేవా కేంద్రాలకు వెళ్లి స్లాట్ బుక్ చేయించుకోవాలన్నారు. సదరం క్యాంపుకు వెళ్లేవారు ఆధార్‌కార్డు జిరాక్సు, స్క్రీనింగ్ టెస్టు సర్టిఫికెట్ తమ వెంట తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణ, సుధాకర్, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎల్‌హెచ్‌పిఎస్ మండలాధ్యక్షునిగా రమేష్

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త:*

లంబాడ హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ మండలాధ్యక్షులుగా మండలంలోని అమనగల్ గ్రామ శివారు బలరాం తండ గ్రామ పంచాయితీకి చెందిన రమేష్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నియామక పత్రాన్ని రమేష్‌కు అందచేశారు. అనంతరం నూతన మండలాధ్యక్షులు మాటాడుతూ నాపై నమ్మకంతో మండలాధ్యక్షునిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో లంబాడ హక్కుల కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## మంటల వ్యాప్తించినప్పడు ఆర్పే విధానంపై అవగాహన

*మహబూబాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:*

వివిధ సందర్భాలలో మంటలు చెలరేగినప్పుడు ఏవిధంగా ఆర్పాలో అనే విధానంప అవగాహన కల్పించడం జరిగిందని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డా॥ జి. శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారి జిల్లా కేంద్రంలోని పాఠశాల ఆవరణలో మహబూబాబాద్ అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలు ఎలా అదుపుచేయాలో ముఖ్యంగా మహిళలకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పి. ప్రసన్న కుమార్, కె. రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## దళిత గిరిజన కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించాలి

*గార్ల, నవంబర్25 ప్రభాతవార్త:*

దళిత, గిరిజన కుటుంబాలకు 300యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్‌ను అందించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూక్య హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం మండల కమిటి ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక విద్యుత్ ఉపకేంద్రం ఏఈకి వినతి పత్రంను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళిత, గిరిజన కుటుంబాలకు 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో కూడ 342 జీఓను అనుసరించి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడలా సంఘం ఆద్వర్యంలో దశలవారిగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంఘం మండల నాయకులు మాళోత్ శాంతికుమార్, భూక్య పూల్‌సింగ్, లకావత్‌శ్రీను, ఇమ్మడి వెంకన్న, గిరిప్రసాద్, తదితరులున్నారు.

## ఎంపిడిఓ కార్యాలయానికి తాళం వేసిన ఇంటి యజమాని

*దంతాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*

ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల క్రితం నర్సింహుల పేట మండలంలో ఉన్న దంతాలపల్లి గ్రామం ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్ ప్రధాన రహదారి కూడల్లో ఉందని నూతన మండల కేంద్రంగా ఏర్పాటుచేసింది. ఆ సమయంలో ప్రభుత్వ కార్యాలయాల కోసం కొంతమంది ముందుకు వచ్చి తమ ఇళ్లను అద్దెకు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలోనే దంతాలపల్లి ప్రాంతానికి చెందిన నల్లకుంట్ల మల్లయ్య అనే వ్యక్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఇల్లును అద్దెకు ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటివరకు సరిగ్గా అద్దె ప్రభుత్వం నుండి రాకపోవడంతో గతంలోనే అనేక సార్లు కార్యాలయానికి తాళం వేశారు. అయితే అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని అద్దె చెల్లించేవిధంగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో కార్యాలయానికి వేసిన తాళాన్ని యజమాని తీశారు. ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు కాకపోవడంతో శుక్రవారం ఇంటి యజమాని మరోసారి కార్యాలయానికి తాళం వేయగా గంటల తరబడి కార్యాలయం ముందు అధికారులు, ఇంటి యజమాని మధ్య పలు విషయాలు చర్చకు రావడమే కాకుండా హైడ్రామా నడుమ ఎంపీపి వోలాద్రి ఉమ త్వరలోనే కార్యాలయ అద్దె చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఇంటి యజమాని తాళం వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరావు, ఎంపీవో అఫ్సర్ పాషా, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు కేసీఆర్ ప్రభుత్వం పెద్ద పీట

*దంతాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త*



రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని రెండవసారి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని టీఆర్ఎస్ బిసి సెల్ మండలాధ్యక్షులు పొనుగోటి బాలాజి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అడుగడుగునా అభివృద్ధికి ఆటంకాలు సృష్టించినప్పటికీ అన్నింటినీ ఎదుర్కొంటూ కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై అనేక ఆరోపణలు మానుకొని ప్రజల సంక్షేమం కోసం సహకరించాలన్నారు. బాలాజీ వార్త

## పడిపూజకు మంత్రికి ఆహ్వానం

*పెద్దవంగర,నవంబర్ 25,ప్రభాతవార్త*

మండలంలోని గట్లకుంట గ్రామానికి చెందిన అయ్యప్పస్వాములు



శుక్రవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల28వ తేదిన నిర్వహించే అయ్యప్ప స్వామి మహా పడి పూజకు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక భీష్మాచారి, కనుకుంట్ల సంపత్, ప్రసాద్, నాగరాజు శ్రీకాంత్, కృష్ణ, విజయ్, సమ్మయ్య, రామకృష్ణ, ప్రవీణ్ స్వాములు పాల్గొన్నారు.

## ఎంపివోగా సత్యనారయణ

*పెద్దవంగర,నవంబర్ 25,ప్రభాతవార్త*

పెద్దవంగర మండల నూతన ఎంపివోగా సత్యనారయణ శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్యారు. ఇంతకు ముందు గంగారం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పంచాయితీ అధికారిగా పనిచేసిన ఆయన బధిలీపై పెద్దవంగర మండలానికి వచ్చారు. ఆయనకు టీఏలు, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందులు ఆయనను స్వాగితించారు.



## ప్లాస్టిక్ నిర్మూలనపై మున్సిపల్ సిబ్బంది ర్యాలీ

*జనగామ టౌన్, నవంబరు25 ప్రభాతవార్త :*

ప్లాస్టిక్ నిర్మూలన కొరకు ప్రతీ ఒక్కరు కూడా సహకరించాలని మున్సిపల్




కమిషనర్ జె.రజిత కోరారు. సీడీఎంఏ హైదరాబాద్ ఆదేశానుసారం సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలనకోసం జనగామ పట్టణంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ రజిత మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరు సహకరించాలని, ప్లాస్టిక్‌కు బదులుగా జ్యూట్‌బ్యాగ్‌లు, క్లాత్‌తో తయారుచేసిన బ్యాగులు వాడాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ విషయమై వీధి విక్రయదారులు, పూలషాపుల యజమానులకు, పండ్ల షాపుల యజమానులకు, లోకల్ మార్కెట్‌లోని వ్యాపారస్తులందరికి కూడా అవగాహన కల్పించారు. అలాగే పట్టణంలోని వివిధ షాపులలో తనిఖీచేసి సింగిల్‌యూస్ ప్లాస్టిక్‌లు వాడుతున్న వారికి జరిమానా విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాములు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లిగారి మధు, ఎస్‌హెచ్‌జీ మెంబర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*రఘునాథపల్లి, నవంబరు25 ప్రభాతవార్త :*

టీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ ఆధ్వర్యంలో సుమారు 50మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేరాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌పార్టీని వీడి టీఆర్ఎస్‌పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ముసిపట్ల విజయ్, నాయకులు తాటికొండ వెంకటేశ్, తిప్పారపు రమ్య, మమత, మాల్లరాజు, రాధాకృష్ణ, జోగు శ్రీకాంత్, నాగరాజు, పాల్గొన్నారు.






## రజక కమ్యూనిటీ హాల్ ఎర్పాటు చేయాలి

*పెద్దవంగర,నవంబర్ 25,ప్రబాతవార్త*

మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో రజక కమ్యూనిటీ హాల్ ఎర్పాటు చేసి దానికయ్యే నిధులు కేటాయించాలని రజకులు కోరుతూ శుక్రవారం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 50 రజక కుటుంబాలు న్నాయని ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం రజక కుటుంబాలకు ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో రజక కుటుంబాలను గుర్తించి కమ్యూనిటీ హాల్‌తో పాటు శ్రీమడేలయ సీతాలాదేవి దేవాలయం కట్టించాలని కోరినట్లు దానికి మంత్రి సనుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుంపల సమ్మయ్య, రాజుయాదవ్, రజక కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెమినార్‌ను జయప్రధం చేయండి

*నర్సింహులపేట,నవంబర్ 25,ప్రభాతవార్త*

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి




పంక్షన్‌హాల్‌లో జాతీయ నూతన విద్యావిధానంపై నిర్వహించే సెమినార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మదు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... సెమినార్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నర్సింహారెడ్డి వంటి ప్రముఖులు విచ్చేయ నున్నారని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్, యశ్వంత్, మహేష్, నరేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

*నర్సింహులపేట,నవంబర్ 25,ప్రభాతవార్త*

ఈ నెల 27,28 తేదిల్లో జిల్లా కేంద్రం మహాబాద్‌లో నిర్వహించే జిల్లాస్థాయి కెవిపిఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మోహాన్, మధు, ఉపేందర్, వీరేందర్, వెంకన్న, కిరణ్ పాల్గొన్నారు.



# స్వయం ఉపాధికి సహకారం

## నాక్ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణ

## నిర్మాణ రంగ కార్మికులకు మెళుకువలు

*గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

మహిళల స్వయం ఉపాధి కొరకు అదే విధంగా భవన నిర్మాణ రంగ కార్మికుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు చేపట్టిన శిక్షణ కార్యక్రమం ద్వారా పలువురు లబ్ది పొందుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గూడూరు మండలంలో మూడు మాసాల క్రితం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (ఎన్ఎసి) వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఈ శిక్షణా ప్రాజెక్టును ప్రారంభించారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు వారి పని తీరును మెరుగు పరుచుకునేందుకు అవసరమైన మెళుకువలను నేర్పేందుకు నిర్దేశించిన ఈ శిబిరంలో మహిళల స్వయం ఉపాధి మార్గాల దిశగా కూడా ధృష్టి సారించారు. రాష్ట్ర కార్మికశాఖ ద్వారా లేబర్ కార్డు కలిగి ఉన్న నిర్మాణ రంగ కార్మికులకు పక్షం రోజుల పాటు శిక్షణ ఇచే ్చందుకు తొలుత పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు కళాశాల భవన సముదాయంలో మూడు మాసాల క్రితం శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా శిబిరం నిర్వహణ గురించి చేపట్టిన ప్రచారం నేపథ్యంలో మండలానికి చెందిన నిర్మాణ రంగ కార్మికులు శిక్షణ కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు మూడు బృందాలకు నిర్మాణ రంగంలో నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చిన సంస్థ నాల్గవ బృందానికి కూడా శిక్షణ ఇచ్చే ఏర్పాట్లకు సిద్దమవుతున్నది. మూడు దశల్లో నిర్వహించిన శిబిరాల ద్వారా 93 మంది నిర్మాణ రంగ కార్మికులు శిక్షణ పొందారు. ఇందులో 20 మంది హౌజ్ పేయింటింగ్‌లో కూడా శిక్షణ పొందారు. నాల్గవ విడత శిక్షణ ఈనెల 28 నుండి ప్రారంభించనున్నట్లు అందులో ఇన్ స్ట్రక్టర్‌గా పని చేస్తున్న లక్ష్మణ్‌రావు తెలిపారు. అదేవిధంగా లేబర్ కార్డులు కలిగి ఉన్న కుటుంబాలకు చెందిన మహిళలు కూడా స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూడు మాసాల పాటు ఇందులో శిక్షణ ఇవ్వనున్నారు. ఈనెల మొదటి వారంలో ప్రారంభించిన ఈ శిక్షణా శిబిరంలో 30 మంది మహిళలు కుట్టు మిషన్ నేర్చుకుంటున్నారు. మూడు మాసాల శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత కుట్టు మిషన్‌ను శిక్షణ పొందిన వారికి ఉచితంగా అందించడం జరుగుతుందని ఇన్‌స్ట్రక్టర్ మమత తెలిపారు. ఆ తర్వాత ఇంటి వద్దే కుట్టు మిషన్ ద్వారా ఉపాధి పొందవచ్చన్నారు.

**శిక్షణకు అర్హులెవరు...**

నాక్ ద్వారా ఇస్తున్న శిక్షణ కొరకు కార్మికశాఖ ద్వారా పొందిన గుర్తింపు కార్డులు కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులని ఇన్‌స్ట్రక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిరా ్మణ రంగ కార్మిక సంక్షేమ మండలి సౌజన్యంతో నాక్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. గూడూరుతో పాటు ఈ పరిసర ప్రాంత మండలాలకు చెందిన భవన నిర్మాణ రంగ కార్మికులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ ్చన్నారు. ఈ శిక్షణా శిబిరం ద్వారా తాపీ పని, ఎలక్ట్రీషన్, ప్లంబింగ్, శానిటేషన్, పెయింటింగ్, పిఓపి-మార్బుల్ టైల్స్ ఫ్లోరింగ్, కార్పెంటరీ విభాగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు మాత్రం కుట్టు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందడానికి లేబర్ రిజిస్ట్రేషన్ కార్డు ద్వారా తమ ధరఖాస్తులు అందజేయాలని, ప్రతి విడతలో 30 మంది చొప్పున శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ సమంయలో ఉచిత భోజన సౌకర్యంతో పాటు బుక్స్, యూనీఫాం, హెల్మెట్, బ్యాగ్ ఉచితంగా అందజేస్తారన్నారు. దినసరిగా రూ.300ల చొప్పున స్టైఫండ్ కూడా ఉంటుందని, ఈ మొత్తాన్ని శిక్షణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా జమవుతుందన్నారు. అయితే కుట్టు శిక్షణ పొందే మహిళలకు మాత్రం ఈ అవకాశం లేదని, శిక్షణ తర్వాత కుట్టు మిషన్ మా ్రతం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.



# ఏజెన్సీలో ఓటరు నమోదు విజయవంతం చేయాలి

*గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతంలో ఓటరు నమోదు కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు పెసా మొబిలైజర్లు కృషి చేయాలని ఐటిడిఎ పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ కోరారు. గూడూరులోని గ్రామపంచాయతి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల పెసా మొబిలైజర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు పొందే వయసు వచ్చిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని, అదే విధంగా ఓటర్లందరూ తమ ఓటర్ ఐడిలకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని కోరారు. సంబంధిత పోలింగ్ కేంద్రాల బిఎల్ఓలను కలిసి ఈ పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంత గ్రామాల్లో పెసా గ్రామసభ అనుమతి లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేయవద్దని, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టవద్దని అన్నారు. అభివృద్ధి పనులు కూడా గ్రామసభ తీర్మానం మేరకే చేపట్టాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాల విశయంలో రెవెన్యూ, పంచాయతి అధికారులు ధృష్టి సారించాలన్నారు. గిరిజన చట్టాలు ఖచ్చితంగా అమలు జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పెసా మైబిలైజర్లు బానోతు రామన్న నాయక్, ఆగబోయిన సమ్మయ్య, గుగులోతు బాలు, బానోతు బాబురావు, గుగులోతు వెంకన్న, పడిగె మంగయ్య పాల్గొన్నారు.



# పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభ సూచకంగా మండల కేంద్రంలోని కొనుగోలు కేం ద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. గూడూరుతో పాటు మండలంలోని భూపతిపేట, అయోధ్యాపురం, గుండెంగ, బొల్లెపెల్లి, తీగలవేణి, గోవిందాపురం, అప్పరాజుపల్లి, కొల్లాపురం, మట్టెవాడ గ్రామాలలో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసారు. ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు చేసారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తేమశాతం నిబంధనలను అటు రైతులు, ఇటు నిర్వాహకులు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చల్ల వెంకట్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి రాకేష్, టిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు సంపత్‌రావు, కటార్‌సింగ్, వెంకన్న, ఎల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# పదవులు చేపట్టిన వారికి సన్మానం

*కేసముద్రం, నవంబర్ 25, ప్రభాతవార్త*

ఇటీవల నూతనంగా ట్రసా ్మ జోనల్ కమిటి చైర్మన్‌గా ఎన్నికైన జోగు డాంగయ్య, మార్కెటింగ్‌శాఖ ఔట్‌సోర్సి ంగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యదరి ్శగా ఎన్నికైన పెద్దగాని రాములను గోపా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈమేరకు రాము స్వగృహంలో ఏరా ్పటు చేసిన కార్యక్రమంలో వీరిద్దరికి గోపా డివిజన్ కమిటీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తమ రంగాలకు సంబంధించి వీరిద్దరు నూతనంగా నాయకులుగా ఎన్నికవడం హర్షణీయమన్నారు. ఈ కార ్య క్రమంలో గౌడ నాయకులు పెద్దగాని వెంకటేశ్వర్లు, మోడెం రాజు, మురళి పాల్గొన్నారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న మోసాలను అరికట్టి

## రైతులను నిలువు దోపిడి చేస్తున్న వడ్డీ వ్యాపారస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

*కొత్తగూడ నవంబర్ 25 ప్రభాతవార్త*

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న మోసాలను నివారించి రైతులను నిలువు దోపిడి చేస్తున్న వడ్డీ వ్యాపారస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకెఎంఎస్ మండలకార్యవర్గం ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక తహశిల్దార్ చందా నరేష్‌కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సంధర్భంగా బూర్క వెంకటన్నమాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న మోసాలు బస్తాకు మూడు కిలోల తరుగు, హమాలి ఖర్చులు క్వింటాకు రూ.15, లారీ డ్రైవర్‌కు బస్తాకు రెండు రూపాయల చొప్పున 100 బస్తాలు కాంటాలు చేస్తే ఒక బస్తా ధాన్యం రైతు నుండి నిర్థాక్షిణ్యంగా తీసుకుంటున్న తీరును సంబందిత అధికారులు వెంటనే స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలో వడ్డీ వ్యాపారస్తులు రైతులను నిలువుదోపిడి చేస్తూ రైతుల వద్ద నుండి బలవంతంగా హమాలి ఖర్చులు తరుగు పేరుతో రైతులను మోసాలు చేస్తున్న వడ్డీ వ్యాపారస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారన్నారు. వరి సన్న ధాన్యానికి రూ.3000 లను, వరి దొడ్డు ధాన్నానికి రూ, 2500, పత్తి క్వింటాకు రూ.10000, మొక్కజొన్నకు రూ 3000 చొప్పున రైతులకు మద్దతు ధర ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బూర్క బుచ్చిరాములు, యాదగిరి యుగేందర్, పూణేం మోహన్‌రావు, గజ్జి సోమన్న, జిట్టబోయిన నర్సయ్య, మద్దెల వెంకటేష్, బంగారి లక్ష్మణ్, సరోజ, కాశయ్య, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన ఏకలవ్య విద్యార్థి

*కొత్తగూడ నవంబర్ 25 ప్రభాతవార్త*

ఏకలవ్య మోడల్ రెషిడెన్షియల్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న గిరిజన లంబాడి ముద్దు బిడ్డ బానోతు హర్షవర్ధన్ కరాటేలో జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పథకం సాధించి డిసెంబర్‌లో అంతర్జాతీయ పోటీలలో అడడానికి మలేషియా వెళుతున్న శుభ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమంత్ అభినంధన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హేమంత్ మాట్లాడుతూ హర్షవర్ధన్ లాంటి విద్యార్థులు మా పాఠశాలలో చాలా మంది ఉన్నారని, వారు వివిద పోటీలలో తమ ప్రతిభను చాటుతున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌ను వారి కరాటే గురువు అబ్బు రమేష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నీరజ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే సైన్స్‌ఫెయిర్

## జిల్లాకు విద్యాశాఖలో రాష్ట్ర స్థాయి గుర్తింపు

## రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్, ప్రభాతవార్త:** విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రితో కలిసి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ జ్యోతిప్రజ్వలన చేయగా అనంతరం జరిగిన సభలో మంత్రి సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న అనేక గొప్ప గొప్ప ఆలోచనలు సైన్స్ ఫెయిర్ ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని, తాను చిన్నతనంలో విద్యనభ్యసించేటప్పుడు సైన్స్ ఫెయిర్ అందుబాటులో ఉండేది కాదన్నారు. దీంతో ఎన్నో అవకాశాలు కోల్పోవటం జరిగిందని, ప్రస్తుతం ప్రతి పాఠశాలకు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే అవకాశం కలగటం జరిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లాకు విద్యలో రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందగలిగామన్నారు. పాఠశాలల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తమ సొంత నిధులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ సభలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో విద్య ద్వారానే గౌరవం పెరుగుతుందని డా॥ ఎపిజె అబ్దుల్ కలాం ఇదే రీతిన దేశానికి అధ్యక్షులు అయ్యారని, విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపల్ రూపాదేవి, తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన విద్యా సంస్థల పనితీరుపై అప్రమత్తంగా ఉండాలి

## సమీక్షా సమావేశంలో ఐటిడిఎ పిఓ అంకిత్

**గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త**

జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకులాల పనితీరుపై అన్ని స్థాయిల గిరిజన సంక్షేమశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అంకిత్ ఆదేశించారు. గూడూరులోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ పలు ఆదేశాలు, సూచనలు జారీ చేసారు. విద్యా సంస్థలలో బయోమెట్రిక్ పరికరాలు, మినరల్ వాటర్ ప్లాంట్ల పని తీరు గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. బయోమెట్రిక్ కోసం విద్యార్థుల ఐడిలు పొందుపరచాలన్నారు. క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులు బయోమెట్రిక్ పరికరాలను ప్రతి నిత్యం ఉపయోగించేలా సూచనలు చేయాలని ఆదేశించారు. ప్రతి సంస్థలో మిషన్ భగీరథ నీరు లభ్యమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమున్న పనుల కొరకు ఐటిడిఎకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో పని చేస్తున్న సబ్జెక్ట్ టీచర్ల నుండి కొందరిని హెల్త్ అండ్ శానిటేషన్ ఆఫీసర్లుగా నియమించి వారి విధులు సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. ప్రధానంగా వంట గదుల ప్రాంతం, టాయిలెట్ల ప్రాంతాలను పూర్తి పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం విద్యా సంస్థలలో డ్రైడే పాటించాలన్నారు. వంటలు చేసేటప్పుడు, వడ్డించేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడంపై అవగాహన కలిగించాలన్నారు. వంటగది పాత్రల పరిశుభ్రతను హెచ్‌డబ్ల్యుఓలు తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. సిక్ రూంల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దన్నారు. అనారోగ్యానికి గురైన విద్యార్థులను వెంటనే ఎటిడిఓకు సమాచారమిచ్చి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎట్టి పరిస్థితిలో మిగిలిపోయిన ఆహారాన్ని అందించవద్దన్నారు. వేడిగా ఉండే ఆహార పదార్థాలు మాత్రమే పెట్టాలన్నారు. కూరగాయలను నేలపై పెట్టకుండా టేబుల్‌పై ఉంచాలని, చికెన్ తెచ్చేటప్పుడు దానిని పూర్తిగా శుభ్రం చేయించి తీసుకురావాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించడానికి నిర్వాహకులు కృషి చేయాలన్నారు. అంతకుముందు చంద్రుగూడెంలోని బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను పిఓ సందర్శించి బాలికలతో మాట్లాడారు. నిర్వహణ తీరును పరిశీలించారు. సమీక్షా సమావేశంలో డిడి ఎర్రయ్య, ఎటిడిఓలు భాస్కర్, సత్యవతి, ఎసిఎంఓ వీరులాల్, విద్యాసంస్థల హెచ్‌ఎంలు, హెచ్‌డబ్ల్యుఓలు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుదం

## సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ శంకర్ నాయక్

**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం అని సహాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ డాక్టర్ గుగ్లోత్ శంకర్ నాయక్ అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు. సమాచార హక్కు చట్టం కింద నమోదైన కేసులను పరిష్కరించేందుకు ఫిర్యాదు దారులు వివిధ శాఖల అధికారులతో కమిషనర్ హియరింగ్ కోర్టు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో భారత ప్రభుత్వం సమాచార హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు ఏమైనా మోసానికి గురైనప్పుడు ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న సమాచారం తెలుసుకోవాలనుకునప్పుడు ఏదైనా కార్యాలయంలో పౌర సమాచార అధికారి వద్దకు వచ్చి సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారాన్ని కోరితే అధికారులు తక్షణమే స్పందించి అతడికి జవాబుదారిగా ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం అదేది 2005 అక్టోబర్ 12న ఏర్పడిందన్నారు. ఈ చట్టం ద్వారా ఏ శాఖ నుండైనా సమాచారాన్ని కోరితే సెక్షన్ 7 (1) ప్రకారం 30 రోజులలో పూర్తి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ములుగు జిల్లాలో సమాచార హక్కు చట్టం కింద 16 కేసులు నమోదు కాగా , శుక్రవారం కమిషనర్ వారికి పరిష్కారం చూపారు. కొంత మంది సమస్యలపై దరఖాస్తులు చేసుకోగా, రెవెన్యూ, ఐటీడీఏ, ట్రైబల్ వెల్ఫేర్, ఎడ్యుకేటెడ్ విభాగంలో రోజుల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. అట్టి సమాచార చట్టం దరఖాస్తులను ఫిర్యాదు దారులకు అధికారుల నుంచి సమాచారం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన నాటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 39 వేల కేసులు నమోదు కాగా 33 వేల కేసులను పరిష్కరించడం జరిగందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేసే ఉద్యోగులు ప్రజా ప్రయోజనాల కోసం పని చేయాలన్నారు. వ్యక్తిగత స్వార్థం కోసం ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయవద్దన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియ జూనియర్ కాళాశాలను సందర్శిచారు. విద్యార్థులతో మాట్లాడుతూ నూతన టెక్నాలజీకి అనుకూలంగా తమ నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే విద్యను సధ్వినియోగం చేసుకోవాలన్నారు. ఎ న్నో అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని, కష్ట పడితే ఏదైనా సాధ్యమవుతుందనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ వసంతరావు, ఏవో దామోదర్ స్వామి, గురుకులాల ఆర్‌సీఓ రాజ్యలక్ష్మీ, ఎస్‌ఓ రాజ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# నేడు కొలనుపల్లి గ్రామానికి మంత్రి ఎర్రబెల్లి

## - దేవాదుల ప్రాజెక్టు పై సమీక్ష



**రాయపర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త**

మండలంలోని కొలన్‌పల్లి గ్రామానికి దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విచే ్చస్తున్నారని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దేవాదుల సమీక్ష సభాస్థలాన్ని ఆయన పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట సుదర్శన్, తోట నర్సింగం, సారంగం తదితరుల పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జడ్పీహెచ్‌ఎస్ సూరిపల్లి విద్యార్థులు



**నెక్కొండ, నవంబర్ 25, ప్రభాతవార్త**

జెఎన్‌ఎస్ హన్మకొండలో నవంబర్ 20వ తేదిన జరగిన వరంగల్ జిల్లా స్థాయి అండర్ 10, 12, 14, 16 సంవత్సరాల బాలబాలికల అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో జడ్పిహెచ్‌ఎస్ సూరిపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సూరిపల్లి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఉంద్రాతి సుజన్‌తేజ తెలిపారు. 16 సంవత్సరాల విభాగంలో 10వ తరగతి చదువుతున్న బానోతు సీత 100మీటర్లు, 200 మీటర్ల, 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిన అదేవిధంగా షాట్‌పుట్‌లో 2000 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించింది. 12 సంవత్సరాల విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న మూడు జానకి 600 మీటర్ల, 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించింది. ఏడవ తరగతి చదువుతున్న శీలం త్రినేష్ 600 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిడు. ఆరవ తరగతి చదువుతున్న రావుల రామ్‌చరణ్ 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించారు. 14 సంవత్సరాల విభాగంలో 8వ తరగతి చదువుతున్న మేరకుర్తి శైలజ షాట్ పుట్‌లో తృతీయ స్థానం సాధించి అదేవిధంగా 10 సంవత్సరాల విభాగంలో బహుమతులు సాధించారు.

# లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి : కలెక్టర్ శశాంక

**నెల్లికుదురు, నవంబర్ 25, ప్రభాతవార్త**

ప్రభుత్వం పోడుభూములు సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వబోతున్న నేపద్యంలో చేపట్టాల్సిన లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ శశాంక్ ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అర్‌ఓఎఫ్‌అర్ సర్వే అనంతరం ఎస్‌డిఎల్‌సి కార్యదర్శులు చేపట్టిన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....లబ్దిదారుల పూర్తి వివరాలు ఆధారాలు సరిచూస్తూ, సరైన క్రమంలో పొందు పర్చాలని అధికారులకు సూచించారు. అదే విదంగా ఎంపిడిఓ కార్యలంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్, తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీ, ఎంపిఓ పార్థసారధి, అర్‌ఐ యాకుబ్‌పాష తదితరులు పాల్గొన్నారు.

